ANDHRA JYOTI, Vijayawada Regd, No. 375 ★★★ Telephone : 1343

**చందారేట్లు**

| | ఏడాదికి | నెలకి |
|---|---|---|
| | రూ. న.పై. | రూ. న.పై. |
| సంవత్సరానికి | 28.00 | 31.00 |
| ఆరు మాసాలకు | 14.00 | 15.50 |
| మూడు మాసాలకు | 7.00 | 7.90 |
| ఒక మాసానికి | 2.40 | 2.65 |

డబ్బు పంపవలసిన చిరునామా :
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334. విజయవాడ-2

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
అఫ్‌సెట్ లైన్ బ్లాకులు సకాలంలో చేసిఇవ్వగలము
ప్రకటనల గ్రంథి చిరునామా గ్రాహకులు :
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334. విజయవాడ-2

సంపుటి 3 :: సంచిక 4 | విజయవాడ, జులై 4, 1962 బుధవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

# స్వతంత్ర రాజ్యంగా ఎట్టకేలకు అల్జీరియా అవతరణ

## తన విధానం విజయవంతమైనట్టు ప్రత్యేక సందేశంలో డిగోల్ ఉద్ఘాటన

### మూడు రకాలుగా జరిగిన జనవాక్య సేకరణ ఫలితమే ఇది అని కూడా స్పష్టీకరణ

పారిస్, జులై 3—

అల్జీరియా స్వాతంత్ర్యాన్ని ఫ్రాన్సు గుర్తించినట్టు ప్రెసిడెంట్ ఛార్లెస్ డిగోల్ నేడు అధికార పూర్వకంగా ప్రకటించారు.

మొన్న ఆదివారం జరిగిన రిఫరెండంలో అల్జీరియా ప్రజలు ఫ్రాన్సుతో సహకరించే అల్జీరియా స్వాతంత్ర్యానికి తమ సమ్మతిని ప్రకటించారని ప్రెసిడెంట్ ప్రకటనలో పేర్కొన్నారు.

అల్జీరియా స్వయం నిర్ణయాధికారం విషయంలో ప్రెసిడెంట్ డిగోల్ విధానం పై గతంలో జరిగిన మూడు రిఫరెండాల ఫలితాలను అందులో ప్రస్తావించారు.

1962 ఏప్రిల్ 8 వ తేదీన జరిగిన రిఫరెండంలో, 1961 జనవరి 14వ తేదీ శాసనాన్ని అనుసరించి అల్జీరియా ప్రజలు ఫ్రాన్సులో సహకరించే స్వతంత్ర అల్జీరియాను ఏర్పాటు చేసుకొనవచ్చునన్న 1962 మార్చి 19వ తేదీ ప్రభుత్వ ప్రకటనను ఫ్రెంచి ప్రజలు ఆమోదించారని పేర్కొన్నారు.

ఇప్పుడు ఏప్రిల్ 1వ తేదీన జరిగిన ఓటింగ్‌లో అల్జీరియా ప్రజలు ఈ విధంగా అల్జీరియా స్వాతంత్ర్యాన్ని పొందడాని కి తమ సమ్మతిని తెలిపారని ఉద్ఘాటించారు.

వీటి కారణంగా ఇటుపైన ఫ్రాన్సు అల్జీరియా సంబంధాలు 1962 మార్చి 19వ తేదీ ప్రభుత్వ ప్రకటనలో వివరించిన షరతుల ప్రాతిపదికపై వుంటాయని ప్రెసిడెంట్ ప్రకటనలో తెలియచేశారు.

మంత్రివర్గం పదిహేను నిముషాల సేపు జరిపిన సమావేశంలో ఈ ఉత్తర్వును ఆమోదించడం జరిగింది.

ఆదివారం రిఫరెండం ఫలితాలను ప్రకటించిన తరువాత ప్రెసిడెంట్ ప్రకటన వెలువడింది.

132 సంవత్సరాల అనంతరం అల్జీరియాకు తిరిగి ఇప్పుడు స్వాతంత్ర్యం లభించింది. నౌకా దాటిత్యాగికి అడ్డంకులు కలిగిస్తున్న దొంగ నావికులను అదుపులోకి తేవడానికిగాను మొట్టమొదటగా ఫ్రెంచి సైన్యాలు అల్జీరియాకు వెళ్ళాయి.

**తాత్కాలిక ప్రభుత్వానికి అధికారాల బదిలీ**

అల్జీరియా పరిపాలనాధికారాలను, ఫ్రాన్సు నేడు అధికారపూర్వకంగా తాత్కాలిక ప్రభుత్వానికి బదిలీ చేసింది.

మొన్నటి స్వయం నిర్ణయాధికారం ఓటింగ్ ఫలితాలను ప్రకటించిన వెంటనే ఏర్పాటైన సమావేశంలో ఫ్రెంచి హైకమిషనర్ క్రిస్టియన్ ఫౌచెట్ అల్జీరియా పరిపాలనాధికారాలను తాత్కాలిక ప్రభుత్వం అధ్యక్షుడు అబ్దర్ రహమాన్ ఫారెస్‌కు అప్పగించారు.

**శ్రీ ఫారెస్ ప్రకటన**

ఫ్రాన్సు, విప్లవ ప్రభుత్వాల మధ్య కుదిరిన ఏవియన్ ఒప్పందంలో సూచించిన విధానాలనే తమ ప్రభుత్వం అమలు జరుపుతుందని తాత్కాలిక ప్రభుత్వం అధ్యక్షుడు శ్రీ అబ్దర్ రహమాన్ ఫారెస్ నేడు తెలియజేశారు.

మొన్నటి రిఫరెండం ఫలితాలను ప్రకటించిన తరువాత ఆయన మాట్లాడుతూ, ఈ ఒప్పందాలను ఏకగ్రీవంగా సమర్థించినందుకు అల్జీరియా ప్రజలను, వారి నాయకులను అభినందించాలని అన్నారు.

తమపైనే దృష్టి కేంద్రీకరించివున్న ప్రపంచానికి అల్జీరియా ప్రజల సమైక్య సాధనలో తాము ఎట్టి అవరోధానికైనా తెక్కచేయమని మరొకసారి ఉద్ఘాటించాలని ఆయన అల్జీరియన్‌లకు విజ్ఞప్తి చేశారు.

నైజీరియా మంత్రి శ్రీ అల్హాజీ షిహూషాగారి మొన్న హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో దిగినప్పటి చిత్రం



## డాక్టర్ ప్రసాద్ హైదరాబాద్ రాక

విమానాశ్రయంలో గవర్నర్ ప్రభృతుల స్వాగతం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 3- డాక్టర్ రాజేంద్రప్రసాద్ సతీసమేతంగా నేటి మధ్యాహ్నం రెండు గంటలకు పాట్నానుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు.

ఆయన వైద్యుల సలహాపై ఇక్కడ రెండు నెలలు పాటు విశ్రాంతి తీసికొంటారు

విమానాశ్రయంలో డాక్టర్ ప్రసాద్‌కు గవర్నర్, శ్రీ నవాజ్, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, మంత్రులు శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ వల్లంరాజు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు, ప్రాంతీయసంఘం అధ్యక్షుడు శ్రీ హయగ్రీవాచారి, శ్రీఅల్లూరి సత్యనారాయణరాజుగార్లు, శాసన సభ్యులు స్వాగతం చెప్పారు.

డాక్టర్ ప్రసాద్ ఇక్కడ లేక్‌వ్యూ అతిథి గృహంలో బస చేస్తున్నారు.

**పాట్నా విమానాశ్రయంలో ప్రముఖుల వీడ్కోలు**

పాట్నా, జులై 3— డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేటి ఉదయం ఇక్కడినుంచి బయలుదేరి హైదరాబాద్ వెళ్ళారు.

డాక్టర్ ప్రసాద్ వైద్యుల సలహాపై వర్షాకాలం హైదరాబాదులో వుండడానికి నిశ్చయించుకున్నారు.

ఆయన వెంట సతీమణి శ్రీమతి రాజవీడ్కోలు చెప్పారు.

బిహార్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఏ. క్యు. అన్సారి, రాష్ట్రమంత్రులు ఆచార్య జగదీశాచార్య, శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా, బిహార్ అసెంబ్లీ స్పీకర్ శ్రీఎల్. ఎన్. సుధాంశు, పెక్కుమంది ఇతర అధికార, అనధికార ప్రముఖులు

## చైనాపై చాంగ్ దాడిచేస్తే....

### మొత్తం సోషలిస్టు శిబిరం పెకింగ్ సరసనే నిలబడుతుందని శ్రీ కృశ్చెవ్ హెచ్చరిక

లండన్, జులై 2 —

చాంగ్‌కైషేక్ సేనలు చైనా నడిగడ్డపై దాడిచేస్తే "మొత్తం సోషలిస్టు శిబిరం" చైనా సరసన నిలబడగలదని రష్యా ప్రధాని కృశ్చెవ్ నేడు హెచ్చరించారు.

రేడియో టెలివిజన్‌లో ప్రసంగిస్తూ కవ్వింపు చర్యలు జరిపినప్పుడు - అందే చైనాపై ఎవరైన దూకుడుమణ జరపడానికి ప్రయత్నిస్తే వారికి చైనా, రష్యాల మధ్యనైద్ధాంతిక విభేదాలు వేనవ్పుడు తాము చైనాకు పూర్తిగా చైనానుంచి తాము సోషలిస్టు శిబిరం నుంచి చావు దెబ్బ తప్పనహాయ పడగలమని ప్రకటించామని అని ఆయన ఉద్ఘాటించారు, ఇందులో సందేహించవలసిన అగత్యం లేదని ఆయన ప్రధాని కృశ్చెవ్ గుర్తు చేశారు.

చైనా ప్రజా రిపబ్లిక్ పై దాడి చేయడానికి ఎవ్వరైనా సాహసిస్తే వారు సోషలిస్టు అన్నారు.

1958 లో పార్మోజా జలసంధిలో అమెరికా మద్దతుతో చాంగ్‌కైషేక్ ముఠా అయినదే పునరుద్ఘాటించారు.

## థాయ్‌లాండ్ నుంచి అమెరికన్ సైనికుల ఉపసంహరణ

బాంగ్‌కాక్, జులై 3— వేయిమంది అమెరికన్ నౌకాదళ సైనికులు, మరికొంత మంది వైమానికదళ సభ్యులు నేడు థాయ్‌లాండ్‌నుంచి వనిపిక్ దీవులకు మరలి పోతున్నారు.

వీరిని మినహాయించి 1,200 మంది నౌకాదళ సైనికులు, 2,800 వదాతిదళ సైనికులు థాయ్‌లాండ్‌లో మిగిలి వుంటారని అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధి ఒకరు తెలియ జేశారు.

## పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి విధులు

### శ్రీ పి. సి. సేన్ నిర్వహిస్తారని ప్రభుత్వ ప్రకటన

కలకత్తా, జులై 3 —పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి విధులను ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ప్రఫుల్లచంద్ర సేన్ తాత్కాలికంగా నిర్వహిస్తారని శ్రీ రాయ్ పోర్టిఫోలియోలనుకూడా శ్రీ సేన్ నిర్వహిస్తారని అధికార ప్రకటన వెలువడింది.

ముఖ్యమంత్రి శ్రీ బిధాన్‌చంద్రరాయ్ ఆకస్మిక మృతి వల్ల ఆయన విధులను తాత్కాలికంగా నిర్వహించవలసిందిగా గవర్నరు శ్రీ పి. సి. సేన్ కు సూచించారని. ముఖ్యమంత్రికి కేటాయించిన పోర్టిఫోలియోలను కూడా నిర్వహించాలని శ్రీ సేన్‌కు తెలియజేయడమైనదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విడుదలచేసిన పత్రికా ప్రకటన తెలియజేస్తున్నది.



"ఇదుగో! లోపలికి రానా, వొద్దా? ఇంకా కోపంగానే వున్నావా?"

## ప్రజల నుంచి కొత్తగా 250 కోట్ల ఋణం

### ఈనెల 12 వ తేదీ నుంచి తీసుకొనడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 2—

కేంద్ర ప్రభుత్వం ప్రజల నుంచి 250 కోట్ల రూపాయల ఋణం తీసుకొనడానికి నిర్ణయించినట్టు నేడిక్కడ ప్రకటించారు.

ఈ ఋణాలను నగదు రూపంలోను జాతీయ ప్రణాళికా బాండులు రూపంలోను తీసుకొంటారు.

జాతీయ ప్రణాళికా రూపంలో తీసుకొనే ఋణాల పద్ధతులు: 1968 మే 12వ తేదీన తిరిగి చెల్లించే ఋణాలకు నూటికి రు 3.75 వడ్డీ చెల్లిస్తారు. అయితే ఇప్పుడు ప్రజలు చెల్లించవలసినది 99.20 రూపాయలు.

1972 ఆగస్టు 1 వ తేదీ నాటికి తిరిగి చెల్లించే సొమ్ముకు నూటికి నాలుగు రూపాయలు వడ్డీ చెల్లింపబడుతుంది.

1985 జులై 12 వ తేదీన తిరిగి చెల్లించే సొమ్ముకు నూటికి 4.50 రూపాయల వడ్డీ చెల్లిస్తారు.

ఈ ఋణాలను నగదు రూపేణా కాని చెక్కుల రూపేణాకాని సెక్యూరిటీల రూపేణా కాని చెల్లించవచ్చు.

ఈ ఋణాలను 1962 జులై 12 వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు తీసుకొంటారు. అవసరమైన మొత్తం 250 కోట్ల రూపాయలు సమకూరిన వెంటనే ఎటువంటి హెచ్చరిక లేకుండానే ఋణాల వసూళ్ళను నిలిపివేయవచ్చు.

## మిడతల దండు కాశీ యాత్ర

వారణాసి జులై 3— రెండు మైళ్ళ పొడవు, మైలు వెడల్పుగల మిడుతల దండు నేటి ఉదయం నగరం మీదుగా ప్రయాణమై వెళ్ళింది.

ఈ దండు ఇక్కడకు వచ్చిన తర్వాత ఆగ్నేయ దిశలో ప్రయాణమై వెళ్ళింది.

మిడుతలదండు ఇక్కడ స్థావరమేర్పరచుకొని సంతానోత్పత్తి చేయకుండ జిల్లా అధికారులు తగు జాగ్రత్తలను తీసుకొన్నారు.

## సాలజార్ పాలనకు విద్యార్థుల నిరసన

### లిస్బన్ యూనివర్శిటీ నుంచి 21 మంది బహిష్కరణ

లిస్బన్, జులై 2—సాలజార్ నియంత పరిపాలనకు వ్యతిరేకంగాను. విద్యావిధానంలో స్వేచ్ఛాయుతమైన పద్ధతులను ప్రవేశపెట్టాలని కోరుతూను, గతమాసంలో నిరాహార దీక్షవహించిన యూనివర్శిటీ విద్యార్థులను, విద్యామంత్రత్వ శాఖవారు, రెండున్నర సంవత్సరాల పాటు యూనివర్శిటీ నుంచి తొలగించినట్టు, ఇక్కడి విద్యార్థి వర్గాల వారి ద్వారా తెలియవచ్చింది.

గత మే తొమ్మిదవ తేదీన 86 మంది విద్యార్థులు యూనివర్శిటీ రెక్టారెంటును స్వాధీనం చేసుకొన్నారని. ఆ సందర్భంలో పోలీసులు జోక్యం చేసుకొని నిరాహార దీక్షపూనిన విద్యార్థులను, సమ్మె చేస్తున్న ఎనిమిది వందల మంది ఇతర విద్యార్థులను చెదరగొట్టారని వారు తెలిపారు.

21 మంది విద్యార్థులపై ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకొన్నది.

ఈ 21 మంది విద్యార్థులను ముప్పై మాసాలపాటు యూనివర్శిటీనుంచి బహిష్కరిస్తూ వుత్తర్వులు జారీ చేశారు.

## కౌన్సిల్‌లో బడ్జెట్ పై చర్చ ప్రారంభం

### ప్రతిపక్షం నాయకుని ఆరోపణలు

హైదరాబాద్, జులై 3—

రాష్ట్ర పరిపాలనలో బంధుప్రీతి, పక్షపాతం అంత కంతకు ఎక్కువ అవుతున్నదని రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దుం మొహిద్దీన్ నేడు ఆరోపించారు.

ఇందుకుఉదాహరణగా ఆయన, అయిదు గురు ఇతర అధికారుల సీనియారిటీని అలక్ష్యం చేసి ఒక మంత్రిగారి అల్లుడుని ఉన్నత పదవికి నియమించడం జరిగినదని చెప్పారు.

బడ్జెట్ ప్రతిపాదనపై సాధారణ చర్చను ప్రారంభిస్తూ, ముఖ్యమంత్రి పరిశీలించే పక్షంలో అనేక పందల కేసులుగల ఖాలీతాను తాను అందజేయగలని ఆయన పేర్కొన్నారు.

సిద్ధాంతంగా మద్యపానని షేధాన్ని అమలు జరపాలన్న విధానాన్ని విడనాడి వెంటనే దానిని రద్దు చేయాలని శ్రీ మొహిద్దీన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ విషయంలో ప్రభుత్వం విధానం ఎంత విరుద్ధమైనదో ప్రభుత్వంలో వున్న అనేక మంది కాంగ్రెస్ వాదులు గుర్తించాగురు ఇతర అధికారుల సీనియారిటీని రని, మద్యపాన నిషేధం విధానాన్ని మార్చుకోవాలని కోరుతున్నారని ఆయన పేర్కొన్నారు.

మద్యపాన నిషేధాన్ని తొలగిస్తే ప్రభుత్వానికి ఏటా 15 కోట్లు ఆదనపు ఆదాయం లభిస్తుందని, అప్పుడు పన్నుల భారంతో క్రుంగిపోతున్న రైతులపై మళ్ళీ పన్ను విధించే అవసరం వుండదని ఆయన ఉద్ఘాటించారు.

అంతకుపూర్వం ప్రశ్నోత్తరాల సమయంలో విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ, గత మార్చి నెలలో కరీంనగర్‌లోని బహుళార్థ సాధక ఉన్నత పాఠశాల అధ్యాపకులు కొందరిని విద్యార్థులు కొట్టినట్టు చెప్పారు.

## శారదా నదిపై రిజర్వాయరు నిర్మాణం

### కోటి ఖర్చు కాగల పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేసినట్టు శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 3—

విశాఖపట్నం జిల్లాలోని దేవరపల్లి వద్ద శారదానదిపై రిజర్వాయర్‌ను నిర్మించడానికి ప్రభుత్వం సంకల్పించినదని నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడు రాష్ట్ర అసెంబ్లీలో వెల్లడించారు.

రాయవాడ ప్రాజెక్టుగా పిలువబడే ఈ రిజర్వాయర్ నిర్మాణం వల్ల చోడవరం, శృంగవరపుకోట తాలూకాలలోని 7800 ఎకరాలు సాగవడమే కాకుండా ప్రస్తుతంవున్న 13,800 ఎకరాల ఆయకట్టుకు నీరు నరపరా అవుతుందని శ్రీ సుబ్బారెడ్డి తెలియ జేశారు. ఈ రిజర్వాయరు నిర్మాణానికి ఒక కోటి రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేశారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం పట్టే రెండు సంవత్సరాలలో ప్రారంభం కాగలదా అన్న ప్రశ్నకు ఆయన వ్యతిరేక సమాధానమిచ్చారు.

శారదానదిపై కొడకొండ ప్రాజెక్టును నిర్మించే విషయమై పరిశీలన జరుగుతున్నదని. ప్రాజెక్టు స్థలం దుర్గమప్రాంతంలో వున్నట్టు ప్రాథమిక పరిశీలనవల్ల తెలియవచ్చిందని ఆయన చెప్పారు.

గుంటూరు జిల్లాలోని దగ్గుపాడు ఎగువ కాలువపై పరిశీలన పూర్తి అయినదని ఈ కాల్వ త్రవ్వకానికి 240 లక్షల రూపాయల ఖర్చవుతుందని దీనివల్ల 73600 ఎకరాల భూమి సాగవుతుందని శ్రీ సుబ్బారెడ్డి వెల్లడించారు. శ్రీ జె. ఎల్. ఎన్. చౌదరి ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఈ కాలువ ప్రాజెక్టు తృతీయ ప్రణాళికలో చేర్చబడినందువల్ల, చీఫ్ ఇంజనీర్ కార్యాలయం నుంచి ఎస్టిమేట్లు రాగానే పనిని ప్రారంభిస్తారని ఆయన చెప్పారు.

అదే సమయంలో మరొక ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, గుంటూరు జిల్లాలోని రొంపేరు కాలువ షట్టర్లను మూడు ఫ్యాక్టరీల జనరల్ మేనేజర్ల మధ్య సామరస్యపూర్వకమయిన పోటీ మాత్రమే వుండగలదని, ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడంలో జనరల్ మేనేజర్లు తమ సామర్థ్యాన్ని చూపడంలో ఇది ఒక పరీక్ష కాగలదని ఆయనన్నారు.

హిందుస్థాన్ సంస్థ పునర్వ్యవస్థీకరణ వల్ల సంస్థలో పని చేస్తున్న సిబ్బంది తగ్గిపోగలదని, తీసివేసిన ఉద్యోగులను ఉక్కు ఫ్యాక్టరీలు లేదా ఇతర ప్రభుత్వ సంస్థలలో నియమించగలమని మంత్రి తెలియజేశారు.

రూర్కెలా ఉక్కుఫ్యాక్టరీలో ప్రస్తుతమున్న లోపాలు సంవత్సరకాలంలో సరిదిద్దబడగలవని ఆయన చెప్పారు.

## హిందుస్థాన్ ఉక్కు ఫ్యాక్టరీల నిర్వహణ సంస్థ

### అధికారాలు తగ్గించబడినట్టు కేంద్ర మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జులై 3 — హిందుస్థాన్ ఉక్కు ఫ్యాక్టరీల నిర్వహణ సంస్థ అధికారాలను తగ్గించారని, అది ఇకముందు ప్రధానంగా సమన్వయ సంస్థగానే పనిచేయగలదని, కేంద్ర ఉక్కు భారీపరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఈ సంస్థ పునర్వ్యవస్థీకరణ విధానం మొన్నటినుంచి అమలులోకి వచ్చింది.

బిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీల జనరల్ మేనేజర్లు తమ బాధ్యతలను గుర్తించి, ఫ్యాక్టరీని సమర్థంగా నిర్వహించాలనే తలంపుతో ఈ పునర్వ్యవస్థీకరణ జరిగినట్టు మంత్రి చెప్పారు.

ఈ మార్పువల్ల మూడు ఫ్యాక్టరీలమధ్య వ్యతిరేకభావంతో కూడిన పోటీ సంభవించగలదని అని ఒకవిలేఖరి ప్రశ్నించగా మంత్రి సమాధానమిస్తూ, మూడు ఫ్యాక్టరీల జనరల్ మేనేజర్ల మధ్య సామరస్యపూర్వకమయిన పోటీ మాత్రమే వుండగలదని, ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడంలో జనరల్ మేనేజర్లు తమ సామర్థ్యాన్ని చూపడంలో ఇది ఒక పరీక్ష కాగలదని ఆయనన్నారు.

**మద్రాసు రాక**

మద్రాసు, జులై 3—కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఢిల్లీనుంచి నేడు విమానంలో ఇక్కడకు వచ్చారు.

నగరంలోని కొన్ని ముఖ్యమైన ఫ్యాక్టరీలను సందర్శించిన తరువాత ఆయన ఈ నెల ఐదవ తేదీన తిరుచునాపల్లి వెడతారు.

శ్రీ ఎస్. రంగరాజును మద్రాసు లో న్యాయ పరిశోధనశాఖ డైరెక్టరుగా నియమించినట్టు మద్రాసు వార్త.



1962 జులై 4 బుధవారం
శ్రీ శుభకృత్తునామ సంవత్సర
ఆషాఢ శుద్ధ విదియ
విదియ : ఉ॥ 6-04
శుద్ధమి : మ॥ 2-36
వర్జ్యం : రా॥ 4-30

★ ★ ★

1962 జులై 5 గురువారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఆషాఢ శుద్ధ తదియ
తదియ : ఉ॥ 7-17
అశ్లేష : మ॥ 4-39
వేషవర్జ్యం : ఉ॥ 6-14

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

## పురిటిలోనే సంధి?

అల్జీరియా వ్యవహారం "అడుగులోనే హంసపాదు" అన్నట్టుగా పరిణమించింది. అల్జీరియా స్వాతంత్ర్యాన్ని గుర్తిస్తూ ప్రెసిడెంట్ డీ గోల్ చేసిన ప్రకటన ఇప్పుడే వెలువడింది. అయినా, అల్జీరియాలో ప్రాబల్య సాధనకై విప్లవ ప్రభుత్వానికి, విమోచన సైన్యానికి మధ్యగత వారంలోనే స్పర్ధలు ప్రారంభమైనాయి!

బెన్ యూసఫ్ బెన్ ఖెద్దా ప్రధానిగా, టూనిస్ కేంద్రంగా జాతీయ విప్లవానికి నాయకత్వం వహించిన తాత్కాలిక ప్రభుత్వం పాక్షిక నియంతృత్వమని విమోచన సైన్యాధ్యక్ష మండలి అధిపతి కర్నల్ మధియా ఆరోపిస్తున్నాడు. రాజ్యాధికారాన్ని కైవసం చేసుకొని, సైనిక నియంతృత్వాన్ని సంస్థాపించడానికై ఈ సేనాని కుట్ర పన్నుతున్నట్టు తాత్కాలిక ప్రభుత్వం అనుమానిస్తున్నది.

సేనానులు కుట్ర చేయడానికి అనువైన వాతావరణం అల్జీరియాలో కలదనడానికి వేరే నిదర్శనం అక్కరలేదు. ఫ్రెంచి ప్రభుత్వంపై అక్కడి ఫ్రెంచి సేనానులు ఎన్ని కుట్రలు పన్నలేదు? ఎన్ని సార్లు తిరుగుబాటు చేయలేదు? అల్జీరియా కేంద్రంగా ఫ్రాన్సులోని జాతీయ ప్రభుత్వాన్ని సయితం కూలద్రోయడానికి వీరు ప్రయత్నించారు. ఈ ఫ్రెంచి సేనానుల అడుగుజాడలలోనే నడవడానికి అల్జీరియన్ విమోచన సైన్యం నాయకులు కూడా నిజంగానే నిర్ణయించుకొని వుండవచ్చు.

ఫ్రెంచిసేనలు మాతృదేశంలోని జాతీయ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడం కంటె అల్జీరియన్ విమోచన సైన్యం నాయకులు తమ విప్లవ ప్రభుత్వానికి ఎదురు తిరగడం చాలా సులభం. సాధనసంపత్తి అంతగా లేనిది తమ విప్లవ ప్రభుత్వం. ఈ నాటికి కూడా అది తాత్కాలిక ప్రభుత్వం. పైగా, తాము దేశంలో తిష్ఠ వేసివుండగా, తాత్కాలిక ప్రభుత్వ కేంద్రం దేశం వెలుపల వున్నది. అయినప్పుడు తమ ప్రభుత్వాన్ని త్రోసివేసి, తామే రాజ్యాధికారాన్ని కైవసం చేసుకొనడం చాలా తేలికపని కాదా?

అతి సులభంగా రాజ్యాధికారాన్ని కైవసం చేసుకొనవచ్చునన్న ప్రలోభమే విమోచన సైన్యాధ్యక్ష మండలి అధ్యక్షుడు, అతని తోటి సేనానులిద్దరు కలిసి కుట్ర చేయడానికి వారిని ప్రోత్సహించి వుండవచ్చు. ఏమైనా, విద్రోహాన్ని తలపెడుతున్నారని అనుమానించి, పోయిన వారంలో విప్లవ ప్రభుత్వం ఆ ముగ్గురిని బర్తరఫ్ చేసింది. ఈ ప్రభుత్వ చర్యను తాత్కాలిక ప్రభుత్వం ఉపప్రధాని అహమ్మద్ బెన్ బెల్లా మొన్న ఆక్షేపించడంతో పరిస్థితులు మరింత క్లిష్ట రూపాన్ని ధరించాయి.

తాను పేర్కొంటున్నట్టు, ప్రభుత్వచర్య లేనిపోని ప్రమాదాలకు దారి తీయగల దన్న నమ్మకమే బెల్లా ఆక్షేపణకు మూలమా? లేక, సేనానుల కుట్రతో ఈయనకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కొంత సంబంధం కలదా? కుట్రతో ఈయనకు ఎంతో కొంత సంబంధం లేకపోతే, సేనానులు ఖెద్దా ప్రభుత్వాన్ని ధిక్కరించడానికి పూర్తిగా సాహసించలేకపోయేవారేమో!

ఏమైనా, ఇప్పటివరకు ఖెద్దా ప్రభుత్వానిదే పైచేయిగా వున్నట్టు కనబడుతున్నది. ప్రభుత్వం బర్తరఫ్ చేసిన ముగ్గురు సేనానులలో ఇద్దరు అల్జీరియానుంచి పారిపోయినారట. తన నాయకత్వంలో గల సైనికులలో 10,000 మంది తనను పూర్తిగా సమర్థించగలమని ప్రకటించినా, కర్నల్ మదియా ప్రజాభిప్రాయాన్ని ధిక్కరించి ప్రభుత్వంపై విద్రోహాన్ని ప్రారంభించకపోవచ్చు.

అయితే, వచ్చే రెండు, మూడు రోజులు అల్జీరియా చరిత్రలో అతి క్లిష్టమైనవని చెప్పవచ్చు. ఖెద్దా, బెల్లాల మధ్య విభేదాలు పెరగకుండా, విమోచన సైన్యం పితూరి చేయకుండా, అల్జీరియా మరొక కాంగోగా పరిణమించకుండా చెయ్యడానికి ప్రెసిడెంట్ నాసర్, ఇతర అరబ్ నాయకులు గట్టి ప్రయత్నం చేస్తున్నారు. వీరి ప్రయత్నాలు సఫలం కాగలవని విశ్వసిస్తున్నాము; కావాలని ఆకాంక్షిస్తున్నాము. వీరి కృషి ఫలించకపోతే అల్జీరియా స్వాతంత్ర్యానికి పురిటిలోనే సంధి కొట్టగలదు!

## వుయ్యూరు అగ్నిబాధితులకు రు. 2,000 సహాయం

### ఆంధ్ర రెడ్‌క్రాస్ సంఘంచే

హైదరాబాద్, జులై 3 — భారతీయ రెడ్‌క్రాస్ సంఘం, ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షురాలు శ్రీమతి లలితా సదార్, వుయ్యూరు అగ్నిబాధితుల సహాయార్థం కృష్ణాజిల్లా కలెక్టరుకు రెండువేల రూపాయల చెక్కు పంపినట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

## అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలు

మద్రాసు, జులై 3— ఇటీవల బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ చలనచిత్ర వారోత్సవాలలో భారతదేశం 'హిమాలయన్ హెరిటేజ్' అనే డాక్యుమెంటరీ చిత్రాన్ని, 'హమ్ దోనో' చిత్రాన్ని ప్రదర్శించిందని దక్షిణ ఇండియా ఫిలింఛాంబర్ ప్రెసిడెంట్ శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ నిన్న ఇక్కడ చెప్పారు.

బెర్లిన్‌లో జరిగిన ఈ వారోత్సవాలలో ఉత్తమ చలన చిత్రాలను నిర్ణయించే న్యాయమూర్తులలో ఒకరుగా వెళ్ళి శ్రీ శ్రీనివాసన్ నిన్ననే ఇక్కడకు చేరుకున్నారు.

భారత చలన చిత్రాల పెడరేషన్ ప్రెసిడెంట్ శ్రీ కె. మోదీలో సహా అనేకమంది ఇతర భారతీయ కళాకారులు కూడా ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు.

రాష్ట్ర అసెంబ్లీ ప్రస్తుత సమావేశంలో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో కొత్త పన్నుల ప్రతిపాదనలు వుండగలవని ముఖ్యమంత్రి ఇటీవల మధురైలో చేసిన ప్రకటన సభాహక్కుల ఉల్లంఘన కానేరదని స్పీకర్ శ్రీ ఎస్. చెల్లపాండ్యన్ ఈనెల 3 వ తేదీన మద్రాసు అసెంబ్లీలో ప్రకటించాడు.

# ఆంధ్రలో ఖైదీలకు అదనపు సౌకర్యాలు

## కలిగించడానికి ప్రభుత్వంసంకల్పించినట్టు: అసెంబ్లీలో మంత్రి నరసింహారావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 3—

ప్రస్తుతం తెలంగాణాలో వున్న విధంగా జైలుకు లోపల, వెలుపల ఆటలలో పాల్గొనే అవకాశాల వంటి వాటిని ఆంధ్ర ప్రాంతంలోని ఖైదీలకు కూడా కలిగించనున్నట్టు న్యాయ, సమాచార శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు శాసన సభలో ప్రకటించారు.

జైలు శాఖకు 61 లక్షల 74 వేల రూపాయల గ్రాంటుకు డిమాండును ప్రతిపాదిస్తూ, ఆ శాఖ కార్యకలాపాలను, ఆదాయాన్ని జైళ్ళలోఖైదీలకు సమకూర్చిన సౌకర్యాలను మంత్రి వివరించారు.

క్రితం సంవత్సరంకంటే ఈ ఏడాది డిమాండులో దాదాపు ఏడు లక్షల పెరుగుదల వున్నట్టు ఆయన చెప్పారు.

ప్రభుత్వం నిర్ణయం ప్రకారం నాగార్జునసాగర్ వద్ద నాలుగు లక్షల 76 వేలఖర్చుతో ఒక బహిరంగ జైలును ఏర్పాటు చేయడానికి జీతంలో కరువు భత్యాన్ని విలీనం చేయడానికి ఈ అవకాశాన్ని కల్పించినట్టు ఆయన వెల్లడించారు.

రాష్ట్రంలోవున్న మొత్తం జైళ్ళసంఖ్యను వివరిస్తూ. సెంట్రల్ జైళ్ళు నాలుగు, జిల్లా జైళ్ళు ఆరు, రాజమండ్రిలో ఒక స్త్రీలజైలు, సబ్ జైళ్లు 158, నెల్లూరులో ఒక స్పెషల్ సబ్ జైలు వున్నట్టు మంత్రి వివరించారు.

ఇవేగాక బాలనేరస్తులను సంస్కరించడానికి సంస్కరణ జైలుపాఠశాలలను అరిటిని ప్రారంభించినట్టుకూడా ఆయనచెప్పారు.

అనుమతించిన స్కూళ్ళలో మంచి ఆహారం, దుస్తులు, వడక, వైద్యసదుపాయాలు, విద్య, చేతివృత్తులు మొదలగు సౌకర్యాలు విద్యార్థుల మనస్తత్వం ప్రకారం కలుగచేయబడుతున్నట్టు మంత్రివివరించారు.

అంతేగాక, అనుమతించిన స్కూల్సులో విద్య సంపూర్తి చేసిన విద్యార్థులను ఉన్నత విద్యకోసం వెలుపల రెగ్యులర్ క్లాసెస్‌కు హాజరు కావడానికికూడా సౌకర్యాలను కల్పించినట్టు ఆయన చెప్పారు.

ఖైదీలలో బాధ్యత, నిస్వార్థసేవ మొదలగు భాగాలను కల్పింప జేయడానికి "పంచాయతీ పద్ధతి" అనే ముఖ్య సంస్కరణను ప్రవేశపెట్టినట్టు మంత్రి తెలియజేశారు.

ప్రతి జైలులోను ఏర్పాటుచేసిన పంచాయతీల అధికారం, రేషను, శానిటేషను, గ్రంథాలు, వార్తాపత్రికలకు సంబంధించిన విషయాలపై చర్చలు జరపడంవరకే పరిమితం చేయబడినాయని ఆయన అన్నారు.

జైలు అధికారులు వ్యష్టిగా ఖైదీలపైచేసిన స్వల్ప ఆరోపణలను కూడా పరిశీలించడం, వాటికి తగిన శిక్షను సూపరింటెండెంట్‌కు సూచించడంలోకూడా ఈ పంచాయతీలకు అధికార మొసగబడింది.

మొదటిసారిగా నేరంచేసినవారిని శిక్షకు బదులుగా కోర్టు నిర్ణయించినమేరకు ప్రొబేషన్ అధికారుల ఆజామాయిషీకింద వుంచే పద్ధతిని ప్రవేశపెట్టినట్టు మంత్రి చెప్పారు. ఈ కాలంలో ఖైదీల అభిరుచినిబట్టి వారికి శిక్షణ గరపుతారు. శిక్షణ ముగిసిన తర్వాత వారిని ఉపయుక్తమైన పరిశ్రమలలో నియమిస్తారు.

ఈ కార్యక్రమం క్రింద ప్రతి ఏటా దాదాపు అయిదు లక్షల ఖర్చు చేయబడుతుంది.

వీరికి శిక్షణ నివ్వడానికి 15 పరిశ్రమలు నడుపుతారు. శిక్షణ పొందిన ఖైదీలు విడుదల అయిన పిదపగౌరవప్రదమైనసంపాదనతో జీవితాన్ని కొనసాగిస్తారు.

రాష్ట్రం వెలుపల జైళ్ళలో వుంచబడిన ఖైదీలకు ప్రతిఏటా దాదాపు మూడులక్షల రూపాయలు ఖర్చు చేయబడు తున్నవని, రాష్ట్రంలోని జైళ్ళలో రద్దీగా వున్నప్పటికి చెంగల్పట్టు జైలులోవున్న కొందరు బాలురు మినహా ఇతర రాష్ట్రాల జైళ్ళనుంచి ఖైదీలను ఉపసంహరించడం జరిగిందని. కొత్తగా అనుమతించిన స్కూల్స్ పథకాలను అమలు పరిచిన తర్వాత వీరిని కూడా అక్కడినుంచి ఉపసంహరించడం జరుగుతుందని మంత్రి వివరించారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద నెలకొల్పనున్న ఓపెన్‌ఎయిర్ జైలు శిబిరాన్నిగురించి ఆయన వివరించారు.

ప్రస్తుతం రాష్ట్రంలోని జైళ్ళలో 5252 ఖైదీలు వున్నారని అయితే ఈ జైళ్ళలో 4771 మందికే వసతివున్నదని. 980 మందిఅదనపు ఖైదీలతో జైళ్ళు కిక్కిరిసి వున్నవని ఆయన అన్నారు.

జైళ్ళకు కొత్త భవనాలను నిర్మించిడానికి బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులను కేటాయించనప్పటికి, ప్రణాళికతో సంబంధం లేకుండా మూడు లక్షల రూపాయలను మంజూరు చేశారని. ఈ మొత్తాన్ని నెల్లూరులో సబ్ జైలును నిర్మించడానికి ఉద్దేశించారని ఆయన చెప్పారు

రాయలసీమలో సెంట్రల్ జైలును ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన తెలియజేశారు.

మంచి పనివారనగలిగి, కష్టించి పనిచేసిన ఖైదీలకు శిక్షా కాలపరిమితిని తగ్గిస్తారని ఆయన చెప్పారు.

జైళ్ళలో పరిశ్రమలను పునరుద్ధరించి ఖైదీలలో వస్తూత్పత్తిశక్తిని పెంపొందింపజేయాలని ప్రతిపాదించారని, ఉన్నత తరగతులలో శిక్షణ గరపడానికి ఏర్పాట్లు చేయాలని కూడా సంకల్పించారని ఆయన తెలియచేశారు.

అన్ని జైళ్ళలో సాంస్కృతిక కార్యక్రమాలను రెగ్యులర్‌గా నిర్వహించాలని కూడా సంకల్పించినట్టు ఆయన చెప్పారు.

## ప్రభుత్వ శాఖలకు సలహా సంఘాలు

### శ్రీ గొతు లచ్చన్న సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 3— రాష్ట్ర అసెంబ్లీలో బడ్జెట్టుపై ఐదురోజులుగా జరుగుతున్న సాధారణ చర్చ నిన్న ముగిసింది.

నిన్నటి సమావేశంలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వేములవల్లి శ్రీకృష్ణ మాట్లాడుతూ లాభదాయకం కాని పథకాలపై ప్రభుత్వం డబ్బును వృధా చేస్తున్నదని ఆరోపించారు.

మద్రాసురాష్ట్రంవంటి ఇతర రాష్ట్రాలతో పోల్చుకున్నట్లయితే మన రాష్ట్రం ఇంకను వెనుకబడే వున్నదని. ప్రణాళికాబద్ధమైన సూత్రాలకు భిన్నమైన విధానాలనుప్రభుత్వం అవలంబిస్తున్నదని ఆయన అన్నారు.

ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని ప్రస్తావించి, రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు డబ్బు మంజూరు చేసుకొనడానికి కేంద్రంపై ఏ విధంగాను వత్తిడితేలేని స్థితిలోవున్నదని శ్రీ కృష్ణ విమర్శించారు.

శ్రీ గొతు లచ్చన్న మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు హామీ నిచ్చిన విధంగా రాష్ట్రంలో తక్కిన పరిపాలనా వ్యవస్థ అవరణలో ఎక్కడ కానరావడంలేదని అన్నారు. ప్రభుత్వంలో అన్ని శాఖలకు సలహా లివ్వడానికి అఖిల పక్షకమిటీలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

అనేక అభివృద్ధి పథకాలు అమలు జరుగుతున్నప్పటికి రైతుల పరిస్థితి క్రమేపి దిగజారి పోతున్నదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కందుల ఓబులరెడ్డి అన్నారు.

మెదక్ జిల్లా అభివృద్ధి పథకాలను ఎక్కువ చేయాలని కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి ఆనందాదేవి కోరారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కె. అప్పల నాయుడు మాట్లాడుతూ అదనపు భూమిశిస్తు కారణంగా చిన్న రైతులు అనేక ఇబ్బందులకు గురికావలసి వస్తుందన్నారు.

ప్రభుత్వం తలపెట్టిన భూమిశిస్తు హెచ్చింపు బిల్లును ఉపసంహరించాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీరామ గోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## డాక్టర్ బి. సి. రాయ్ అస్తమయం

### కర్నల్ డి. ఎస్. రాజు సంతాప ప్రకటన

భీమవరం, జులై 3—పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్, అఖిల భారత కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్‌ల మృతికి తన సంతాపం తెలియజేస్తూ కేంద్ర ఆరోగ్య శాఖ ఉపమంత్రి కర్నల్ డి. ఎస్. రాజు ఈ క్రింది ప్రకటన చేశారు:

"డాక్టర్ బి. సి. రాయ్, శ్రీ పురుషోత్తమదాస్ టాండన్‌ల మృతి దేశానికి తీరని నష్టం. భారత స్వాతంత్ర్యసముపార్జనకు, స్వాతంత్ర్యసిద్ధి అనంతరం దేశ పునర్నిర్మాణానికి కూడ వీరు ఎంతో త్యాగం చేశారు. భారత ప్రజలంతా వారి ఆదర్శాలను అనుసరించి వారు చూపిన బాటలో నడుచగలరని ఆశిస్తున్నాను".

కర్నల్ డి. ఎస్. రాజు తన స్వంత పనిపై నిన్న ఇక్కడకు వచ్చారు.

డాక్టర్ రాయ్, టాండన్‌ల మృతి కారణంగా ఆయన తాము ముందు నిర్ణయించుకొన్న కార్యక్రమాల నన్నింటిని రద్దు చేసికున్నారు.

డాక్టర్ రాయ్ మృతికి సంతాప సూచకంగా నిన్న ఇక్కడ అన్ని కార్యాలయాలు, సంస్థలు మూసివేయబడ్డాయి.



# చెట్లు-సిరిసంపదలన్నింటికి మూలం

వ్యవసాయానికి అటవీసంపదకు అవినాభావ సంబంధం వున్నది. ముఖ్యంగా వ్యవసాయ ప్రధానమైన భారతదేశ గ్రామాలకు పంటచెరకుకు, కలపకు, నేద్యపు పనిముట్లకు, పశువుల మేతకు వ్యవసాయ సంపద ముఖ్యావసరం.

అటవీ సంపద రైతుకు అందుబాటులో లేకపోతే వ్యవసాయాభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. కనుకనే మూడవ పంచవర్ష ప్రణాళికలో గ్రామాల దగ్గరగా చెట్లతోపుల పెంపకం తలపెట్టబడింది. వ్యవసాయరంగా అభివృద్ధిచెందిన దేశాలలో ఇటువంటి తోపులు, లేదా, క్షేత్రవనాలకు తగు ప్రాముఖ్యం వుంది.

క్షేత్రవన కార్యక్రమ ముఖ్యోద్దేశం నేద్యంతోపాటు అడవుల పెంపకాన్నికూడా చేర్చి, భారతవ్యవసాయాన్ని అభివృద్ధిపరచడమే. ప్రతిగ్రామానికీ చిన్నచిన్న తోపులు వుండాలి. గ్రామకంఠాలలో, బోరుబోకులలో, నీదులు,వాగులగట్లపైన, మోటబావుల చుట్టువక్కల, పొలాలలో కట్టుకున్న ఇండ్లకు నలుగడల ఇట్టి తోపులను పెంచవచ్చు.

ఈ తోపులవల్ల అనేక లాభాలున్నాయి. రైతులకు పంటచెరకుకు, కలపకు, నేద్యపు పనిముట్లకు అవసరమైన కర్ర లభిస్తుంది. వీటివల్ల పైరులకు తగు రక్షణ లభిస్తుంది. దేశ శీతోష్ణస్థితి వైపరీత్యాలకు లోనుగాక, సమరీతిలో వుంటుంది. ఏదో విధంగా దేశం అటవీ సంపద నానాటికీ తగ్గుతూ వుంటుంది కాబట్టి ఈ వనాలు ఆ లోటును భర్తీ చేస్తూ వుంటాయి.

భారత తృతీయ పంచవర్ష ప్రణాళికలో వివిధ రాష్ట్రాలలో 12 లక్షల ఎకరాల విస్తీర్ణంలో క్షేత్రవనాలను పెంచవలెనని తలపెట్టబడింది. ఇందుకై గ్రామం మొత్తానికి చెందిన భూములలో రోళ్ల కిరుప్రక్కల కాల్వగట్లపైన,చెరువుకట్టలపైన గ్రామస్థులు ఉమ్మడిగా చెట్లు నాటి పెంచే అవకాశం కలుగుతుంది.

నాటిన చెట్లను కాపాడి పెంచే బాధ్యత గ్రామస్థులదే. కనుకనే ఈ కార్యక్రమాన్ని సామాజికాభివృద్ధి వ్యవస్థ ఆధ్వర్యాన నిర్వహించవలెనని ఉద్దేశించబడినది. ఇందుకు అటవీ శాఖవారు నాటే విత్తనాలను, మొక్కలను సప్లయి చేయడమేగాక, ఎట్టి నేలలో ఏ చెట్లు పెంచాలి, ఏవి త్వరగా పెరిగి బహుళ ప్రయోజనాన్ని స్తాయి అనే విషయాలపై సలహా ఇస్తారు.

కార్యక్రమం విస్తృతిని బట్టి నారు మొక్కల కేంద్రాలు నెలకొల్పబడుతాయి. రైతులకు చెట్ల పెంపకం విషయమై తగు సూచన లివ్వడానికి బ్లాకుకొక అటవీ విస్తరణోద్యోగి నియమించబడవచ్చు.

పొలాల గట్లపై చెట్లు నాటితే వాటివల్ల పొలంలో వున్న పైరుకు నష్టం కలగవచ్చుననే అభిప్రాయం మొదటి లేకపోలేదు. తలగుబురుగా పెరిగి నేలలోని తేమను పీల్చుకోవడానికైతే పైరుతో పోటీపడే వేళ్ళు గల చెట్ల విషయంలో ఈ అభిప్రాయానికి తావున్నది. కాని జీడిగేగు, తెల్లమద్ది, మోదుగ చెట్లు నాటితే పైరులకు ఎట్టి నష్టం వుండదు.

నవీన భూములలో వస్తూత్పత్తి కోసం ఇసుక ప్రాంతాలలో సరుగుడు చెట్లు వేస్తే కావలసినంత పంట చెరకు లభిస్తుంది. రాతి నేలలో సీమజమ్మి చెట్లు పెంచవచ్చు. ఇలా చెట్లు పెంచి పొలాలను మండుపెండల నుంచి, వడగాడ్పుల నుంచి కాపాడవచ్చు.

మొన్న దేశ వ్యాప్తంగా ప్రారంభమైన వనమహోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని నేడు ఈ ప్రత్యేక వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము —ఎడిటర్

అలా కాపాడితే పొలాలలోని తేమ యింకిపోదు.

ఇంతేగాక, పెరిగిన చెట్ల పచ్చిరొట్టె చేలకు ఎరువుగా ఉపయోగపడుతుంది. పొయ్యి కింది కట్టెలకు వెతుక్కొనవలసిన పని వుండదు. ఎటువంటి పేడను పిడకలు చేసి కాల్చవలసిన దుస్థితి వట్టదు. పేడను ఎరువుకొరకు ఉపయోగించవచ్చు. ఇండ్ల కట్టుబడికి, నేద్యపు పనిముట్లకు తక్కని కర్ర లభిస్తుంది.

అతి ప్రాచీన కాలం నుంచి మన పూర్వీకులు చెట్లు నాటవలసిన అవసరాన్ని, వాటి ప్రయోజనాన్ని పదేపదే చెబుతూవచ్చారు. కొన్ని చెట్లను మనం పూజిస్తాము. ఎందరో రాజులు రహదార్ల ప్రక్కన చెట్లు వేయించి పుణ్యాత్ము లన్న పేరు తెచ్చుకున్నారు.

మహాభారతంలో పదిమంది కొడుకులు ఒక బావితో సమానమని, పది బావులు ఒక చెరువుతో సమానమని, పది చెరువులు ఒక చెట్టుతో సమానమని చెప్పబడి వుంది. "చెట్లు లేని చేను చుట్టము వుండని వూరు" అనే సామెతకూడా మనలో వుంది.

అయినా, మనం తరతరాలుగా విచక్షణలేకుండా చెట్లు నరుకుతూ, కొత్త చెట్లు నాటకుండా మన వృక్ష సంపదను తగ్గించివేసుకొన్నాము. ఇందువల్ల ఎన్నో అనర్థాలు కలిగాయి. వర్షాలు సమంగా కురవడంలేదు. నేల కోతపడిపోయింది.

ఈ లోపాలను పూరించి పాత కేంద్రాలలో మన వృక్ష సంపదను పూర్వస్థితికి తేవడానికే 1950 నుంచి వన మహోత్సవం ప్రతి యేటా జరుపుకుంటున్నాము. ఈ ఉత్సవాల సందర్భంలో గ్రామాలలోనేకాక పొలాలలో కూడా చెట్లు నాటి పెంచాలి.

(బి. సి. ఎ. ఆర్.)

# చక్కెర దిగుబడిని బట్టి చెరకు పంటకు ధర

## వచ్చే సంవత్సరంనుంచి కొత్త పద్ధతి అమలుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 3—

1962-63 వ సంవత్సరంలో చెరకు పంటకాలం నుంచి పంచదార ఉత్పత్తిని బట్టి చెరకు ధరను నిర్ణయించే పద్ధతిని అమలుపరచడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది

ఈ నిర్ణయం ప్రకారం 1962-63 పంచదార పరిశ్రమ సీజన్‌లో ఫ్యాక్టరీ గేట్‌వద్ద చెరకు మణుగు ధర 1.62 రూపాయల చొప్పున చెల్లించబడుతుందని, అయితే నూటికి 9.8 వంతుల వరకు పంచదార దిగుబడి వున్నప్పుడే ఆ ధర వుంటుందని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ వారు నేడొక ప్రకటన చేశారు.

ఈ ప్రకటనలో ఇంకా దిగువ వివరాలు వున్నాయి:

"ఈ సవరణ ప్రకారం నూటికి లెమ్మిది వంతులు,అంతకంటే తక్కువ దిగుబడివుంటే మణుగుకు 1.50 రూపాయల చొప్పున చెరకుకు కనీసపు ధర చెల్లించవలసి వుంటుంది. అయితే, 1961 - 62లో నిర్ణీతమైన కాలంలో పంచదార దిగుబడిని ప్రాతిపదికగా తీసికొని పంచదార దిగుబడి పెరిగినప్పుడు నూటికి 0.1 వంతుకు 1.5 నయాపైసాల చొప్పున అనుసరించి ధర పెరిగిస్తారు, అలాగే పంచదార దిగుబడి తగ్గినప్పుడు అదే రేటు చొప్పున ధర తగ్గిస్తారు.

రైలుస్టేషన్‌లకు సమీపాన వున్న కొనుగోలు కేంద్రాలవద్ద మణుగు 1.50 రూపాయల చొప్పున చెరకుకు ధర చెల్లిస్తారు. ఈ చెరకు ధర విషయంలో కూడా డిస్కౌంట్ చేయడంగాని, ప్రీమియం చెల్లించడంగాని అమలులోవుంటుంది. అయితే. నూటికి 9 వంతులు, అంతకు తక్కువగా దిగబడి వున్నప్పుడు మణుగు 1.38 రూపాయల చొప్పున చెరకుకు కనీసపు ధర చెల్లించవలసివుంటుంది.

"1962-63 వ సంవత్సరంలో పంచదార ఉత్పత్తి 1961-62 లో జరిగిన ఉత్పత్తి కంటే తక్కువగా వుండరాదని ప్రభుత్వం నిశ్చయించింది.

"అన్ని అంశాలను, జాగ్రత్తగా పరిశీలించిన పిమ్మట పంచదార దిగుబడిలో చెరకు ధరను ముడిపెట్టడానికి ప్రభుత్వం నిశ్చయించింది. పంచదార అవసరాలను, పంచదార ఫ్యాక్టరీలకు కావలసిన చెరకును, మేలిరకం చెరకు మరింతవాన్ని దృష్టిలో వుంచుకొని ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తీసికొన్నది."

మైసూరు కాంగ్రెసులో ఇకముందు విభేదాలు వుండవని తాను భావిస్తున్నట్లు శ్రీ ఎస్. నిజలింగప్ప ఈనెల 2 వ తేదీన దొడ్డబళ్ళాపురంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

## జనవాక్యం

### రాష్ట్రంలో నూతనంగా రేడియో ప్రసార కేంద్రాలు

ఆంధ్రప్రదేశ్‌లోగల వివిధ ప్రాంతాల వారికి రెండే రెండు రేడియో కేంద్రాలు ఉన్నాయి. ఒకటి విజయవాడలో, రెండవది హైదరాబాదులోను. అయితే వీనిని రేడియో స్టేషన్లు అనుటకు బదులు రిలే స్టేషన్లుఅంటే సమంజసంగా ఉంటుంది.పోనీ ప్రసారమయ్యే కొద్ది కార్యక్రమాలయినా అన్ని ప్రాంతాల వారికి సరిగా వినిపిస్తున్నాయా అంటే అదీ లేదు. కారణం మద్రాస్ రేడియో ప్రసార కేంద్రాలకున్న శక్తి వీనికి లేకుండుటయే.

1954 లో ఇప్పటి ముఖ్యమంత్రి, అప్పటి ఉపముఖ్యమంత్రి అయిన శ్రీ నీలం సంజీవ రెడ్డిగారి ప్రభుత్వం కర్నూలు, విజయనగరాలలో 5 కిలోవాట్ల ప్రసార కేంద్రాలు నెలకొల్ప నిశ్చయించి, కేంద్రానికి సూచించడం జరిగింది. అయితే, నేటివరకు అలా నెలకొల్పడంజరగలేదు. అంతేగాక విశాఖలో రిలే స్టేషన్ ఏర్పాటుకు ప్రయత్నం జరిగింది. న్యాయతఃజూస్తే విజయవాడ, హైదరాబాద్ రెండూ దాలా పరకు రిలే స్టేషన్లే. వానికి మళ్లీ రిలేస్టేషన్ అవసరం దురూహ్యం. ప్రసార కేంద్రాల స్థాపన రిలే స్టేషన్ ఏర్పాటుకు ఎందుకు దారితీసిందో తెలియదు. ముఖ్యంగా విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతప్రజలకు; నెల్లూరు, చిత్తూరు ప్రాంతములవారికి విజయవాడ, హైదరాబాద్ స్టేషన్ల శక్తి చాలక ప్రోగ్రాములు సరిగా వినివించవు.

ఆంధ్ర ప్రజలకే గాక భారతదేశ ప్రజానీకానికి ఆరాధ్యదైవమయిన శ్రీ వెంకటేశ్వరస్వామి సాన్నిధ్యంలో తిరుపతిలో రేడియో ప్రసారకేంద్రం అవసరం. అలాగే గౌతమీ నదీతీరాన రాజమహేంద్రవరంలో కూడా రేడియో ప్రసారకేంద్రం అవసరం. తరువాత విశాఖ-శ్రీకాకుళం జిల్లాలకు కేంద్రమయి,కళలకు, కవులకు, హరికథలకుపుట్టినిల్లయిన విద్యలనగరం. వ్యాపారకేంద్రం విజయనగరంలో రేడియో ప్రసార కేంద్రం స్థాపించడం అవశ్య మేగదా!

ముఖ్యంగా పాఠశాల విద్యార్థుల కార్యక్రమాలు, వార్తలు, కార్మికుల. గ్రామస్థుల కార్యక్రమాలు; సంగీతం; సాహిత్య కార్యక్రమాలు ఎల్లరకు వాంఛనీయమేగదా!

మన ఆంధ్రప్రదేశ్‌లో నివసించు తెలుగువారు, ప్రవాసాంధ్రులు తెలుగు పాటలకై రేడియో సిలోన్‌పై ఆధారపడడం విచారకరం నేటికైనా రిలేస్టేషన్ స్థాపన విస్మరించి; తిరుపతి, రాజమండ్రి, విజయనగరాలలో నూతనంగా ప్రసార కేంద్రాలు ఏర్పరచినచో త్రిలింగ గర్భితమైన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాయలసీమ, సర్కార్లు, తెలంగాణాల వారందరికీ రేడియో ప్రసారములవలన ప్రయోజనం కలుగుతుంది. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం, శాసనసభ్యులు కేంద్రానికి తగిన సూచనలు చేస్తారని. సమాచార శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఈ విషయంలో ప్రజాభిప్రాయమునకు తగిన విలువ నిచ్చి ముక్కోటి ఆంధ్రుల మనోభీష్టం నెరవేరుస్తారనీ ఆశిస్తున్నాను.

నూతి నారాయణరావు,
ఎమ్. ఏ; బి. ఇడి., విశాఖపట్నం.

* * *

### 'కాపు' కులం విద్యార్థుల ఇబ్బంది

సర్కారు జిల్లాలలో కాపు, తెలగ కులాలను వెనుకబడిన తరగతులలో చేర్చినట్టు జి. ఓ. ప్రచురణచేశారు. ఈ ఆర్డరుకు పూర్వం కాపు కులస్థులు తమ బిడ్డలకు స్కూలు జీతాలు కట్టుకోలేని పరిస్థితులలో 'తూర్పుకా

# అల్జీరియాలో అధికార ప్రాబల్యానికై పెనుగులాట

## విప్లవ ప్రభుత్వం ఆధిపత్యాన్ని ధిక్కరిస్తూ విమోచన సైన్యం పశ్చిమ విభాగం ప్రకటన

### సమైక్యంగా వుండాలని బెన్ ఖెద్దా, బెన్ బెల్లాకు అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాసర్ విజ్ఞప్తి

అల్జీర్స్, జులై 3—

ఆదివారం రిఫరెండంలో అల్జీరియా స్వాతంత్ర్యానికి అనుకూలంగా పెద్ద మెజారిటీల ఖించినందుకు ముస్లింలు ఒక వైపున పండుగ జరుపుకొనగా, మరొక వైపున అల్జీరియాలో అధికారానికి జరుగుతున్న పెనుగులాట తీవ్రతర మౌతున్నది

టునిస్‌లో జరిగిన ఉత్సవాలలో విప్లవ ప్రభుత్వం ప్రధాని బెన్ యూసఫ్ బెన్ ఖెద్దా మాట్లాడుతూ, అల్జీరియా సమైక్యం రక్షణకు విప్లవ ప్రభుత్వానికి లోబడి వుండవలసిందిగా అల్జీరియా విమోచనసైన్యానికి విజ్ఞప్తిచేశారు.

ఈ సభకు అనుకోకుండా సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ వ్యవహారాల మంత్రి వింగ్ కమాండర్ అలీసబ్రీ హాజరైనారు. శ్రీ అలిసబ్రీ ఇక్కడకు రావడం ప్రధాన పరిణామాలను సూచిస్తున్నదని, ఈ విషయంలో అరబ్ దేశాలు తీసుకొంటున్న ఆసక్తి ప్రోత్సాహమౌతున్నదని విదేశ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

సమైక్యంగా వుండవలసిందని ప్రధాని బెన్ ఖెద్దాకు, ఉపప్రధాని బెన్ బెల్లాకు కయిరోలో ప్రెసిడెంట్ నాసర్ సందేశాలు పంపారు.

మొరాకోలో వున్న సుమారు పదివేల మంది అల్జీరియా విమోచన సైన్యం పశ్చిమ విభాగం సైనికులు నిన్న బెన్ ఖెద్దా ప్రభుత్వాన్ని ధిక్కరించారు.

తాము విప్లవప్రభుత్వం పదవినుంచి తొలగించిన కర్నల్ మదియా ఆదేశాలనే శిరసావహిస్తామని వారు ప్రకటించారు.

అల్జీరియా విప్లవ ప్రభుత్వం వర్గ నిరంకుశత్వాన్ని తాము ప్రతిఘటిస్తున్నామని తెలియజేస్తూ, విప్లవ ప్రభుత్వం విధానాన్ని మార్చడానికి జాతీయ సైనికులంతా సమైక్యం కావాలని వీరు విజ్ఞప్తిచేశారు.

టునిస్‌లో విమోచనసైన్యం ప్రధాన కార్యాలయం నిబ్బందికూడా తాము కర్నల్ మదియానే బలపరుస్తున్నామని, ఆయనను పదవినుంచి తొలగిస్తూ విప్లవ ప్రభుత్వం తీసుకొన్న చర్య ప్రమాదభరితమైనదని ఉప ప్రధాని చేసిన ప్రకటనను తాము చూశామని ప్రకటించారు.

అల్జీర్స్‌ప్రాంతంలోని రక్షక బలాలలోని సుమారు 1000 మంది ముస్లిం సభ్యులు, అనేకమంది యూరోపియన్ అధికారులు మొన్నరాత్రి అదృశ్యమైనట్టు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

వీరు తమతోబాటు 1500 ఆయుధాలను తీసుకొని పోయారనికూడా తెలుస్తున్నది.

అల్జీరియా ప్రభుత్వాన్ని అధికార పూర్వకంగా గుర్తించేవరకు ఫ్రాంచిదళాలు మొరాకో, టునీసియాలలో అల్జీరియాకు వున్న సరిహద్దులను కాపలాకాస్తున్నాయి.

మొన్నటి రిఫరెండంలో మొత్తం 60 లక్షలమంది ఓటర్లలోను సగానికిపైగా ఓటర్లు ఎన్నికలలో పాల్గొన్నారు. వీరిలో నూటికి 99.6 వంతులమంది ఫ్రాన్సులో సహకరించే అల్జీరియా స్వాతంత్ర్యానికి అనుకూలంగా ఓట్లు వచ్చాయి.

అల్జీర్స్ పట్టంలో చెల్లిన ఓట్లలో నూటికి 98.4 వంతులు అనుకూలంగా వున్నాయని నిన్న ఉదయం ప్రకటించారు.

రిఫరెండం తాత్కాలిక వివరాలను నేడు ప్రకటించడం జరగవచ్చునని రాబిర్ నోయర్‌లోని రిఫరెండం అధికారులు తెలియజేశారు.

అల్జీర్స్, ఓరాన్ మున్నగు పట్టణాలలో ముస్లిం ప్రజలు స్వాతంత్ర్యోత్సవాలను జరుపుకున్నారు.

అనేక వేలమంది ముస్లింలు ఆకుపచ్చని, తెల్లని పతాకాలు పుచ్చుకుని చప్పట్లు కొట్టుకొంటూ అల్జీర్స్, ఓరాన్ వీధులలో ఊరేగారు.

### అల్జీరియాకు విప్లవ ప్రభుత్వం మంత్రుల రాక

టునిస్, జులై 3— అల్జీరియా విప్లవ ప్రభుత్వంలోని 10 మంది మంత్రులు నేడు ప్రత్యేక విమానంలో అల్జీరియా వెళతారని అధికార వర్గాలవారు నిన్న ఇక్కడ తెలియజేశారు.

### సామరస్య సాధనకు అరబ్ రాజ్యాల కృషి

ప్రవాసంలో వున్న ప్రభుత్వం నేడు స్వదేశానికి తిరిగి వచ్చినప్పుడు సైనికతిరుగుబాటు జరగకుండా పరిరక్షించడానికై విప్లవ ప్రభుత్వంపట్ల భక్తి విశ్వాసాలతోవున్న అల్జీరియా విమోచన సైన్యంలోని దళాలు అల్జీర్స్‌లో ప్రవేశించాయి.

ఇది ఇలా వుండగా ఒకప్రక్క విప్లవ ప్రభుత్వం ప్రధాని బెన్ ఖెద్దాపట్టానికి పేరొక్క ఉపప్రధాని బెన్ బెల్లా, తిరుగుబాటు నైతికాధికారుల మధ్య ఏర్పడినవి, భేదాలను తొలగించి, సామరస్యాన్ని సాధించడానికి మూడు అరబ్ రాజ్యాలు రంగంలోకి దిగాయి.

ఈ మూడుదేశాలు సంయుక్త అరబ్ రిపబ్లిక్, మొరాక్కో, టునీసియాలు.

మొన్న ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు సన్మానం జరిపినప్పటి చిత్రం
ఈ ఫొటోలో కాంగ్రెసు అధ్యక్షునితో ఢిల్లీ ఆంధ్రుల బృందాన్ని చూడవచ్చు

# ఫ్రాన్సులో అణ్వాస్త్ర వ్యతిరేకోద్యమం

### ప్రస్తుతం బలంగా లేదని శ్రీ అబ్బె పియర్ ప్రకటన

మద్రాసు, జులై 3 — అణ్వాస్త్ర రాజ్యంగా రూపొందాలనే ఫ్రాన్సు ప్రభుత్వ విధానాన్ని ఎదుర్కొనడానికి ప్రస్తుతం తగిన ప్రతిపక్షం లేదని ఫ్రెంచి ప్రతినిధి శ్రీ అబ్బె పియర్ నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీఅబ్బె పియర్ ఇటీవల ఢిల్లీలో జరిగిన అణ్వాస్త్ర వ్యతిరేకమహాసభలో పాల్గొన్నారు.

ఆయన పత్రికావిలేకరులతో మాట్లాడుతూ, అల్జీరియా సమస్య పరిష్కారానికై ఫ్రాన్సులోని అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నారని చెప్పారు. ఈసమస్య పూర్తిగా పరిష్కారం అయిననాడు అణ్వస్త్ర బలం సంపాదనకై ఫ్రాన్సుచేసే ప్రయత్నాలను ఎదుర్కొనే అణ్వస్త్ర వ్యతిరేకపక్షం బలపరుతుందని కూడా ఆయన అన్నారు.

కొచ్చిన్, పరిసర ప్రాంతాలలో గత రెండురోజులుగా భారీవర్షాలు కురుస్తున్నట్లు ఎర్నాకుళం వార్త.

# "ఎయిడ్ ఇండియా క్లబ్" ఆర్థిక సహాయం

## అమెరికా ఒత్తిడిపై నిలిచిపోయినట్టు వచ్చినవార్తలు నిజంకావని మురార్జీ ప్రకటన

లండన్, జులై 3—

అమెరికా ఒత్తిడి కారణంగా "ఎయిడ్ ఇండియా క్లబ్" ఇండియాకు ఆర్థిక సహాయాన్ని నిలిపివేయడానికి నిర్ణయించుకొన్నట్టు వచ్చిన వార్తలు యదార్థం కావని ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ ఖండించారు.

యూరోపియన్ దేశాలలో మూడు వారాలు పర్యటించడానికి ఆయన నిన్న ఇక్కడకు వచ్చారు.

వాణిజ్య సంస్థ అధ్యక్షుడు శ్రీ ఫ్రెడరిక్ ఎరాల్‌తో చర్చలు జరిపిన తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ క్లబ్ సభ్యులకు ఈ విషయంపై ఆలోచించడానికి మరికొంత వ్యవధిని ఇచ్చే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంకి అధ్యక్షుడు చేసిన సూచనను అనుసరించి తన నిర్ణయాలను వాయిదా వేసిందని వివరించారు.

విదేశ సహాయం లభించినా, లభించకపోయినా ఇండియా తన అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుందని ఆయన విస్పష్టంగా ప్రకటించారు.

ఇండియా ప్రణాళిక కార్యక్రమం, ముందుగా విదేశ ప్రభుత్వాలతో ఒప్పందం కుదుర్చుకొని రూపొందించినదికాదని, దానిని ప్రజలు తమ అవసరాలను తీర్చుకొనడానికి తయారుచేసికొన్నారని ఆయన ఉద్ఘాటించారు.

బ్రిటన్ సమష్టి మార్కెట్‌లో చేరిన తరువాత ఇండియాలోనూ ఆసియా దేశాలకు కొన్ని ప్రత్యేక సదుపాయాలను కలిగించడాన్ని పశ్చిమజర్మనీ వ్యతిరేకిస్తున్న వార్తలు కూడా నిజంకావని ఆయన ఖండించారు.

ఇండియా, పాకిస్తాన్, హాంగ్‌కాంగ్‌ల వస్త్రాలను దిగుమతి చేయడాన్ని నిషేధిస్తూ యూరోపియన్ ఆర్థిక సంఘానికి, బ్రిటన్‌కు మధ్య ఒప్పందం కుదిరినట్టు బ్రస్సెల్స్ నుంచి వచ్చిన ఒక వార్తను గురించి ప్రశ్నించగా, తాను ఆ వార్తను చూడలేదని, ఒకవేళ అదే నిజమైతే చాలా దురదృష్టకరమైన విషయమని శ్రీ దేశాయ్ సమాధానమిచ్చారు.

లండన్‌లో వున్న మూడు రోజులలోను ఆయన, బ్రిటన్ సమష్టి మార్కెట్‌లో చేరడంవల్ల ఉత్పన్నమయ్యే సమస్యలపై బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చలు జరుపుతారు.

ఈ మధ్య ఢిల్లీ సందర్శించినప్పుడు బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి డంకన్ శాండిస్ చేసిన సూచనను మీదటనే తాను లండన్, తదితర యూరోపియన్ రాజధానులను సందర్శిస్తున్నానని శ్రీ దేశాయ్ విమానాశ్రయంలో విలేకరులతో అన్నారు.

తన పర్యటన ప్రధాన లక్ష్యం జెనీవాలో జరుగనున్న సమితి ఆర్థిక, సాంఘిక సంఘం సమావేశంలో పాల్గొనే ఇండియా ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించడమేనని ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూ ఆరోగ్యాన్ని గురించి విలేకరులు ప్రశ్నించగా ఆయన ఇలా సమాధానమిచ్చారు.

"శ్రీ నెహ్రూ ఇప్పుడు బాగా ఆరోగ్యంగా వున్నారు. తన కార్యకలాపాలను మామూలుగానే నిర్వహిస్తున్నారు. ఆయనకు పనిలేకపోతే తోచదు."

ఇక్కడ వున్నప్పుడు శ్రీ దేశాయ్ ఇండియా మూడవ ప్రణాళికకు విదేశీమారక ద్రవ్యం అవసరాలపై కూడా చర్చలు జరుపుతారు.

### వాణిజ్య సంస్థ అధ్యక్షునితో చర్చలు

శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న సాయంత్రం వాణిజ్య సంస్థాధ్యక్షుడు శ్రీ ఫ్రెడరిక్ ఎరాల్‌ను కలుసుకొని సుమారు గంటసేపు చర్చలుజరిపారు.

సమావేశానంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ చర్చలు సంతృప్తికరంగా వున్నాయని పేర్కొన్నారు. కాని చర్చల వివరాలను వెల్లడించడానికి నిరాకరించారు.

బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్ శాండిస్‌తో శ్రీ దేశాయ్ నేడు చర్చలు జరుపుతారు.

ఇండియా ఆర్థిక మంత్రి రేపు ప్రధాన మంత్రి హెరాల్డ్ మాక్మిలన్, ఆర్థిక మంత్రి సెల్విన్ లాయిడ్, బ్రస్సెల్స్‌లో సమష్టి మార్కెట్ చర్చలలో పాల్గొంటున్న బ్రిటిష్ ముఖ్య ప్రతినిధి ఎడ్వర్డ్ హీత్‌లను కలుసుకొని సంప్రతిస్తారు.

శ్రీ మురార్జీ దేశాయ్ బ్రస్సెల్స్, పారిస్, బాన్, రోమ్ లను కూడా సందర్శిస్తారు.

క్రీడాభిరామం :

### వింబుల్‌డన్ టెన్నిస్ పోటీలు

లండన్, జులై 3—ఇక్కడ వింబుల్‌డన్ టెన్నిస్ పోటీలలో సెమిఫైనల్సుకు వచ్చిన నలుగురూ ఆస్ట్రేలియన్ ఆటగాళ్ళే.

రేపు జరిగే సెమి ఫైనల్సు పోటీలలో ప్రస్తుత ఛాంపియన్ రాడ్ లేవర్, 1960 సంవత్సరం ఛాంపియన్ నీల్ ఫ్రేజర్‌తోను, డాన్ ఫ్రేజర్‌మరొక ఆస్ట్రేలియన్ మార్టిన్ ముల్లిగాన్‌తోను పోటీ చేస్తారు.

# భారత కమ్యూనిస్టులలో సిద్ధాంత విభేదాలు

## చైనా పట్ల కొందరి మొగ్గు, సోవియెట్ యూనియన్‌పట్ల మరికొందరి అభిమానం

న్యూఢిల్లీ, జులై 3—

సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ 22 వ మహాసభలో ఉత్పన్నమైన సిద్ధాంత సంబంధమైన సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం అయిదువేల మాటలుగల ముసాయిదా తీర్మానానికి నిన్న ఇక్కడ తుది రూప మిచ్చిందని తెలుస్తున్నది. ఈ తుది రూప మివ్వడంపై కార్యవర్గంలో అభిప్రాయభేదాలు పొడసూపినట్టు కూడా తెలియవచ్చింది.

అయితే, ఈ ముసాయిదా తీర్మానాన్ని కార్యవర్గంలోని 30 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడం జరుగలేదని, ఆగస్టు 14 నుంచి 20 వ తేదీవరకు హైదరాబాద్‌లో జరిగే పార్టీ జాతీయ సమితికి ఈ ముసాయిదాను సమర్పిస్తారని కూడా తెలియవచ్చింది.

కేంద్ర కార్యవర్గం ఎన్నికల సమీక్షపైన, సంస్థ సమస్యలపైన ముసాయిదాలను రూపొందిన లేదుగాని ఈ విషయమై చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది.

ముసాయిదా తీర్మానానికి తుది రూప మివ్వడంపై పార్టీ కార్యవర్గంలో విభేదాలు పొడచూపినవని, ఒక వర్గంవారు చైనా అనుకూల వైఖరిని, మరొక వర్గంవారు రష్యా అనుకూల వైఖరిని, మూడవ వర్గంవారు మధ్యే మార్గాన్ని అవలంబించారని తెలుస్తున్నది.

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ 22 వ మహాసభలో పార్టీ సిద్ధాంతాల విషయంపై రష్యా, చైనాల మధ్య పొడచూపిన విభేదాలు భారత కమ్యూనిస్టుపార్టీలోనికికూడా ప్రాకినవి.

జాతీయ, అంతర్జాతీయ రంగాలలో ఇటీవల సంభవించిన పరిణామాలవల్ల, కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో వచ్చిన మార్పులవల్ల పార్టీ వైఖరిని విస్పష్టంగా తెలుసుకొనడానికి పిలవుతుందని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

కమ్యూనిస్టు పార్టీ వార పత్రిక "న్యూ ఏజ్"కు ఇక నుంచి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, మాస పత్రికకు శ్రీ ఎస్.ఏ. డాంగే సంపాదకులుగా వుంటారు. ఈ రెండింటికి ఇప్పటివరకు శ్రీ పి. సి. జోషీ, శ్రీ బి.టి. రణదివేలు సంపాదకులుగా పనిచేశారు.

నిన్నటితో ముగిసిన కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం జరిగింది.

కమ్యూనిస్టు పార్టీ తరపున హిందీలో దినపత్రికను ప్రారంభించే విషయాన్ని గురించి కార్యవర్గం చర్చలు జరిపింది.

### ప్రపంచ నిరాయుధీకరణ సభ: డాంగే ప్రభృతుల హాజరు

జులై తొమ్మిదవ తేదీ నుంచి మాస్కోలో జరిగే ప్రపంచ నిరాయుధీకరణ సభలో శ్రీ ఎస్. ఎ. డాంగే నాయకత్వాన గల భారత కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి వర్గం పాల్గొంటుంది.

ఈ ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు ఎం. ఎన్. గోవింద నాయర్, భూపేష్ గుప్తా, జ్యోతి బాసు, రమేష్ చంద్రలు వున్నారు.

# ఇరియన్ వివాదం

## చర్చల పునఃప్రారంభానికి హేగ్, జకర్తాలు సమ్మతిని తెలిపినట్టు సమితి వర్గాల వెల్లడి

న్యూఢిల్లీ, జులై 3—

పశ్చిమ ఇరియన్ సమస్యా పరిష్కారంపై ఇండొనీసియా, నెదర్లాండ్సుల మధ్య సంప్రతింపులు వచ్చే వారం తిరిగి ప్రారంభమౌతాయని అధికారవర్గాలవారు నిన్న ఇక్కడ తెలియజేశారు.

సమితి ప్రధాన కార్యదర్శి ప్రతినిధిగా వ్యవహరిస్తున్న శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్ సమక్షంలో ఈ చర్చలను కొత్తగా ప్రారంభించడానికి ఉభయవర్గాలు తమ అంగీకారాన్ని ఇతాంట్‌కు, శ్రీ బంకర్‌కు తెలియచేసినట్టు ఈ వర్గాలవారు వెల్లడించారు.

ఈ చర్చలు ఈసారి కూడా వాషింగ్టన్ వెలువలవున్న రెండిబోరెస్‌వద్ద రహస్యంగా జరుగుతాయని, వచ్చే వారం చివరిలో, బహుశా శుక్రవారం ప్రారంభమౌతాయని కూడా వీరు పేర్కొన్నారు.

బంకర్ పథకం ప్రాతిపదికపై తప్పక ఒక ఒప్పందం కుదిరే అవకాశాలు వున్నాయని ఈ వర్గాలవారు ఉద్ఘాటిస్తున్నారు.

ఆగస్టు నెల మధ్యకాలానికి అంగీకారం కుదిరిన అంశాలు, కుదరని అంశాలను సమితి కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి ఎదుట పేర్కొంటారని వీరు చెప్పారు.

ఆ తరువాత తుది ఒప్పందాన్ని జనరల్ అసెంబ్లీ 17 వ సమావేశానికి సమర్పించి దాని అనుమతి పొందిన తరువాత అమలు జరుపుతారు.

### సోవియెట్ ఉపరక్షణ మంత్రితో సుకర్ణో చర్చలు

జకర్తా, జులై 3—ఇండొనీసియాకు రష్యా ఆయుధాల సరఫరా సమస్యపై ప్రెసిడెంట్ సుకర్ణో మొన్న సోవియెట్ ఉపరక్షణ మంత్రి, వైమానిక నిబ్బంది ప్రధానాధికారి అయిన మార్షల్ వెర్షినిన్‌తో రెండు గంటలసేపు చర్చించారు.

సోవియెట్ ఉపరక్షణ మంత్రి ప్రస్తుతం ఇండొనీసియాలో పర్యటిస్తున్నారు.

ఈ చర్చలలో ఇండొనీసియా వైమానిక నిబ్బంది ప్రధానాధికారి ఎయిర్ మార్షల్ బహర్‌దాని, విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో, మంత్రి జువాండా కర్తావిద్జాజా కూడా పాల్గొన్నారు.

### ఇండొనీసియాలో జనరల్ ఎన్నికలు

పశ్చిమ ఇరియన్‌ను విముక్తిపరచిన తరువాత ఇండొనీసియాలో జనరల్ ఎన్నికలు జరుగుతాయని ప్రెసిడెంట్ సుకర్ణో నిన్న తెలియజేశారు.

జనరల్ ఎన్నికల నవరింపు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

ఇండియా 1962 సంవత్సరంలో 150 కోట్ల రూపాయల విలువగల జనవనరవస్తువులను విదేశాలకు ఎగుమతి చేయవచ్చని భావిస్తున్నట్టు న్యూఢిల్లీ వార్త.

### పాట్నా మ్యూజియంకు ప్రసాద్ కానుకలు

పాట్నా, జులై 1—భారత రాష్ట్రపతి పదవీ విరమణ సందర్భంలో తనకు వచ్చిన బహుమతులను డాక్టర్ రాజేంద్రప్రసాద్ నిన్న పాట్నా వస్తు ప్రదర్శనశాలకు పంపించారు.

డాక్టర్ ప్రసాద్ హైదరాబాద్ నుంచి సెప్టెంబర్‌లో ఇక్కడికి తిరిగి వచ్చిన తర్వాత ఆ బహుమతులను అప్పగించడానికి లాంఛనంగా ఉత్సవం జరుపుతారు.

# లక్నోలో జనసంఘం ప్రదర్శనలు

### రైలు ఛార్జీల హెచ్చింపుకు నిరసనగా

లక్నో, జులై 3—రైల్వే ఛార్జీలు హెచ్చించినందుకు నిరసనగా మొన్న రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో జనసంఘం, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రదర్శనలు జరిపారు.

లక్నో పట్టణంలో ముఖ్య వీధులగుండా ఊరేగింపు జరిపిన అనంతరం జనసంఘం, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు దర్భాంగ్ రైల్వే స్టేషనుముందు విడిగా ప్రదర్శనలు జరిపారు. రైల్వే మంత్రికి అందజేయవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ఈశాన్య రైల్వే సూపరింటెండెంటుకు ఒక మెమొరాండం సమర్పించారు.

బెనారస్‌లో జనసంఘం పార్టీకి చెందిన ప్రదర్శకులు రైల్వే ప్లాట్‌ఫారం లోపలికి వెళ్ళి ప్రయాణీకులకు కరపత్రాలు పంచిపెట్టారు.

### జైపూర్‌లో

జైపూర్, జులై 3—రైల్వేఛార్జీలుహెచ్చించినందుకు నిరసన తెలియజేస్తూ మొన్న జైపూర్ రైల్వేస్టేషనువద్ద జనసంఘం కార్యకర్తలు సుమారు అరగంటసేపు ప్రదర్శనలు జరిపారు.

# స్వేచ్ఛా వాణిజ్య మండలాల ఏర్పాటు

### కేంద్ర సంఘ సమావేశానికి చర్చనీయాంశం

న్యూఢిల్లీ, జులై 3— ఎగుమతుల అభివృద్ధికై కొచ్చిన్, పుదుచ్చేరి, గోవా, నాగపట్టణంవంటి ప్రాంతాలలో స్వేచ్ఛా వాణిజ్య మండలాలను ఏర్పాటుచేసే విషయమై వాణిజ్యసంఘం జులై ఆరవ తేదీన ప్రారంభమయ్యే రెండవ సమావేశంలో పరిశీలిస్తుంది. ఈ సమావేశానికి అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్‌షా అధ్యక్షత వహిస్తారు.

ఈ స్వేచ్ఛా వాణిజ్య మండలి ప్రాంతాల నుంచి సరకుల ఎగుమతి విషయంలో కస్టమ్స్ నిబంధనలు వర్తించవు.

పశ్చిమ జర్మనీలోని హాంబర్గ్, బ్రెమన్, డెన్మార్క్‌లో కోపెన్‌హాగెన్, అమెరికాలోని న్యూయార్క్, సాన్‌ఫ్రాన్సిస్కో, లాస్ ఏంజల్స్ మున్నగు ప్రాంతాలలో ఈ స్వేచ్ఛా వాణిజ్యమండలాలు ఏర్పాటు చేయబడ్డాయి.

కొచ్చిన్, పుదుచ్చేరి, గోవా, కరైకాల్ మున్నగు ప్రాంతాలలో ఈ స్వేచ్ఛా వాణిజ్య మండలాలు ఏర్పాటు చేయవలసిందిగా వివిధ సంస్థలు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశాయి.

అఖిల భారత ఉత్పత్తిదారుల సంఘానికి చేసింది.

# ఆసియాపై ఆధిపత్యం వాంఛ

### టిబెట్‌పై చైనా దురాక్రమణకు కారణమని దలైలామా వివరణ

లండన్, జులై 3—ప్రస్తుతం అజ్ఞాతవాసంలో వున్న టిబెట్ నాయకుడు దలైలామా తమ స్మృతులను వివరిస్తూ వ్రాసిన గ్రంథాన్ని ఇక్కడ ఆంగ్లంలో తిరిగి ప్రచురించారు.

ఇనిక సందర్భను ఆధారంగా తీసుకొని, తక్కువని నివాసయోగ్యమైన ప్రదేశమవడం చేతనే టిబెట్‌ను, 1954 సంవత్సరం నుంచి చైనా కమ్యూనిస్టులు బలవంతంగా లాగికొనడానికి ప్రధాన కారణమైనదని ఆ గ్రంథంలో వివరించారు.

ఈ గ్రంథం పేరు: "నా దేశం, నా ప్రజలు."

ఆసియా ఖండమంతటిపై ఆధిపత్యం వహించడానికి తొలిచర్యగా టిబెట్‌ను స్వాధీన పరచుకోవాలన్నది మరొక ముఖ్య కారణమని అన్నారు.

ఈ గ్రంథ రచనను, దలైలామా టిబెట్‌లో వున్నప్పుడే ప్రారంభించారు. కాని దానిని పూర్తి చేయడం మాత్రం ఇండియాలోని శుగ్రామమైన ధర్మశాలలో జరిగింది.

చైనాలో జనాభా ఏటా లక్షల సంఖ్యలో పెరుగుతున్నదని, అందేగాక వారు తరచు ఇబ్బందితో బాధపడుతుంటారని, అందుచేత చైనీయుల నివాసానికై మరొక ప్రాంతం కావలసివచ్చి, టిబెట్‌పై దురాక్రమణ జరిపారని అందులో వివరించారు.

టిబెట్ పర్వతమయం కావడంచేత దానిని ఆధునిక మారణాయుధాలతో దుర్భేద్యమైన కోటగా తయారుచేసి ఇండియా, బర్మా, పాకిస్తాన్, ఇతర ఆగ్నేయాసియా దేశాలపై దాడులు జరుపవచ్చునని చైనా సంకల్పించినట్టు దలైలామా వ్రాశారు.

టిబెట్‌లో ఇప్పటివరకు చైనావారు 18 విమానాశ్రయాలను, దేశమంతట రహదార్లను నిర్మించి వున్నారని వ్రాశారు. టిబెట్ సమస్యను, ఐక్యరాజ్య సమితిలో ప్రతిపాదించాలన్నదే తన ప్రధాన మైన కోర్కె అని దలైలామా వివరించారు.

# శాంతియుత సహజీవనం

### రష్యా వైస్ కాన్సల్ శ్రీ యాకునిన్ అభిభాషణ

మదురై, జులై 2—ప్రస్తుతం మానవులను ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయగల్గింది శాంతియుత సహజీవన మొక్కటేనని సోవియెట్ ప్రజల నమ్మకమని బొంబాయిలో రష్యా వైస్ కాన్సల్ శ్రీ వి. పి. యాకునిన్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ రెండు దేశాల మధ్య ఉన్న బాంధవ్యానికి శాంతియుత సహజీవనమే నిదర్శనమని అట్టి బాంధవ్యం వల్ల ఉభయదేశాలు లాభాలు పొందగలవని ఆయన చెప్పారు.

మదురైలో ఇండో రష్యాల సాంస్కృతిక సంఘం జరిపిన రెండు రోజుల సమావేశంలో శ్రీ యుకునిన్ రెండవ రోజు మాట్లాడుతూ సంఘం వారికి తమదేశ ప్రజలు, ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు తెలియ జేశారు.

సోవియట్ ప్రజలు ఉన్నత జీవిత ప్రమాణాన్ని సాధించు కోడానికై తమదేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలని కృషి చేస్తున్నారని ప్రపంచ శాంతికి భంగం వాటిల్లినచో వారి కృషి నాశనమవుతుందని ఆయన తెలిపారు.

రష్యా వారు భారతీయుల జీవన పద్ధతిని, సంస్కృతిని అవగాహన చేసుకోడానికై ఆత్యాసక్తితో అనేక భారతీయ భాషలను నేర్చుకొంటున్నారని శ్రీ యాకునిన్ చెప్పారు.

ప్రసిద్ధ భారతీయ రచయితలకు చెందిన భారత, రామాయణాలను అనేక ఇతర ముఖ్య గ్రంథాలను 33 రష్యా భాషలలోకి అనువదించారని, తిరుక్కురల్ నాటి గ్రంథం అనువాదం త్వరలో వస్తుందని శ్రీ యాకునిన్ వివరించారు.

మొన్న భద్రతా సంఘం సమావేశంలో కాశ్మీర్ విషయంపై చర్చలలో పాశ్చాత్య రాజ్యాల విధానాన్ని నిరసించి వీటో ప్రయోగించి భారత దేశానికి అండదండగా నిలబడిన రష్యాకు అభినందనలు తెలియచేస్తూ సభవారు తీర్మానాలను ఆమోదించారు.

చెందిన ఒక ప్రతినిధివర్గం ఇటీవల కేరళ రాష్ట్రంలో పర్యటించి, కేరళ ప్రాంతంలో కొచ్చిన్‌లోగాని మరొకచోటగాని స్వేచ్ఛా వాణిజ్య మండలి ఏర్పాటు చేయవలసిందిగా సిఫార్సు చేసింది. రెండు తూర్పు తీరంలోను రెండు పడమట తీరంలోను మొత్తం నాలుగు స్వేచ్ఛా వాణిజ్య మండలాలను ఏర్పాటు చేయాలని ఈ ప్రతినిధివర్గం సిఫార్సు చేసింది.

# అగ్నేయ ఆసియాకు అమెరికా సహాయం

## కొలంబో ప్రణాళికకింద ఇంతవరకు 830 కోట్ల డాలర్లకుపైగా అందజేసినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, జులై 3—

కొలంబో ప్రణాళికకింద దక్షిణ, ఆగ్నేయాసియా దేశాలకు సహాయంగా ఇంతవరకు అందజేసిన మొత్తంలో ఎక్కువ భాగం, 830 కోట్లకు పైగా అమెరికా ఇచ్చినట్టు ఇక్కడ లభ్యమయిన వివరాలవల్ల తెలుస్తున్నది.

ఈ కొలంబో ప్రణాళిక కింద అమెరికా లక్షల పౌనులు, ఇండియా నేపాల్ కు 830 కోట్ల 90 లక్షల రూపాయలు సహాయం చేసింది.

మిగిలిన మొత్తంలోని ఎక్కువ భాగాన్ని సహాయంకింద 90లక్షల రూపాయలు, జపాన్ ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనడా, జపాన్ 223 30 లక్షలు. న్యూజిలాండ్ 113.10 న్యూజిలాండ్ దేశాలు విరాళంగా ఇచ్చాయి లక్షల పౌనులు సహాయం చేశాయి

1950 సంవత్సరంలో ప్రారంభించబడిన కొలంబో ప్రణాళిక 1966 సంవత్సరం కొలంబో ప్రణాళిక క్రింద అనేక విధాలుగా వరకు పొడిగింపబడింది. ఈ ప్రణాళికనలహా దక్షిణ ఆగ్నేయాసియా దేశాలకు సహాయం సంఘం 1964 లో సమావేశమయినప్పుడు అందజేస్తున్నది. ముఖ్యంగా జాతీయాభివృద్ధి ఈ ప్రణాళిక ఇంకా ఎంతకాలం పొడిగింపబడుతుందనేది నిర్ణయిస్తుంది. ఆ సమయానికి ఆహారధాన్యాలు, ఎరువులు, వినియోగ వస్తు సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరకపోవడం వల్ల ఆహారధాన్యాలు, ఎరువులు, యంత్రాలు, వ్యవసాయ కామన్‌వెల్త్ వాణిజ్యంపై దాని ప్రభావాన్ని పరిశీలించి, నేపాల్ సరిహద్దులు సున్నగు గురించి తెలుసుకొనవచ్చు. ప్రస్తుతం వాటి సరఫరా, ఉత్పత్తి, ఆగ్నేయాసియా దేశాలకు అందుతున్న విధంగా సమష్టి మార్కెట్‌లో విస్తృతులను పాంచేకుండా ఉండేందుకు మార్కెట్‌లో బ్రిటన్ చేరకపోవడం వల్ల కామన్‌వెల్త్ వాణిజ్యానికి కలిగే నష్టాలను, కొలంబో ప్రణాళిక కింద ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ దేశాలు అందజేస్తున్న సహాయం అనుసరిస్తున్నది.

కామన్‌వెల్త్ దేశాలలో ఆస్ట్రేలియా లాండ్ మంటి దేశాలు అందజేస్తున్న సహాయం 439 కోట్ల 60 లక్షల పౌనులు, బ్రిటన్ దుం గా

# నాగార్జునసాగర్ ప్రాజెక్టు బాధ్యతను కేంద్ర ప్రభుత్వం స్వీకరించి వుంటే....

## ఇతర రంగాలకు హెచ్చు సొమ్ము కేటాయింపు మనకు సాధ్యపడేదని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి ప్రకటన

### ఢిల్లీ "చిన్నచూపు" ఆరోపణ పూర్తిగా నిరాధారం కాదని ఒప్పుకోలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 3—

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న అసెంబ్లీ బడ్జెట్టుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, మద్రాసులోని నైవేలి ప్రాజెక్టును కేంద్రం తన ప్రాజెక్టుగా పరిగణించి, విశేషంగా సహాయం చేస్తున్నదని, అదేవిధంగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను కేంద్రం స్వీకరించిన పక్షంలో ఇతర రంగాలకు మనము ఎక్కువ సొమ్మును కేటాయించడానికి అవకాశం లభించి వుండేదని స్పష్టం చేశారు.

[ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగంలో ప్రధానభాగాన్ని "ఆంధ్రజ్యోతి" నిన్ననే ప్రకటించింది. మిగిలిన వివరాలను దిగువ పొందుపరుస్తున్నాము—ఎడిటర్]

#### విద్యుచ్ఛక్తి సమస్య

విద్యుచ్ఛక్తి విషయంలో ప్రభుత్వం ముందు చూపితో వ్యవహరించడంలేదన్న ఆరోపణను శ్రీ బ్రహ్మానందరెడ్డి ఖండిస్తూ విజాయికి ద్వితీయ ప్రణాళికలోనే చాలా పథకాలు రూపొందించబడినవన్నారు.

అయితే పెక్కు కారణాల వల్ల వాటి అమలుకు ఇబ్బందులు ఏర్పడిన మన్నారు.

ద్వితీయ ప్రణాళిక ముగిసేనాటికి రెండు లక్షల పదమూడువేల కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి కాగా మూడవ ప్రణాళిక అంతానికి ఆరులక్షల కిలోవాట్లను వుత్పత్తి చేయాలని సంకల్పించినట్టు బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

ఇందుకు డబ్బు కేటాయించామని కూడా ఆయన అన్నారు.

తుంగభద్ర, నెల్లూరు విద్యుచ్ఛక్తి పథకాలు సక్రమంగానే సాగుతున్నవని ఆయన విశదం చేశారు.

#### విద్యుచ్ఛక్తి పథకాలు

విద్యుచ్ఛక్తి పథకాలలో ఎగువసీలేరు, కొత్తగూడెం, రామగుండం స్కీములను తయారు చేశామని, శ్రీశైలం ప్రాజెక్టుకు 3 కోట్లు కేటాయించామని, అందుచేత ప్రభుత్వం దూరదృష్టితో వ్యవహరించలేదనడం సరికాదని మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ప్రసంగం బ్యాంకి ప్రతినిధులు అయిదు నెలలు వచ్చి కొత్తగూడెం పథకంపై సర్వేలు జరపారని, మన ఇంజనీర్లను అమెరికా పంపి, త్వరితంగా బ్యాంకి నుంచి సహాయం పొందడానికి ప్రయత్నిస్తున్నామని కూడా ఆయన అన్నారు.

ఎగువసీలేరు విషయంలో ఈ సరికే పని ప్రారంభమై వుండేదని. కాని పొరుగు శాస్త్రాలు అనుకోని ఆటంకాలు పెట్టినందువల్ల విలిచి పోయిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

ప్రభుత్వ కృషి ఫలితంగా రెండు గ్యాస్ టర్బయిన్‌లను ఆరేడు మాసాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని. అంతేకాకుండా యాభై మెగావాట్ల నెట్టు కోసం జపాను వారితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నామని ఆయన వెల్లడించారు.

నీటి పారుదల పథకాలను మద్రాసు కంటె మనము ఎక్కువ కేటాయింపులను పొందివుండవచ్చునని, కాని విద్యుత్ పథకాల విషయంలో వారికంటె మనము వెనుకబడి వున్నామని ఆయన తెలిపారు.

మద్రాసులో నైవేలి ప్రాజెక్టును కేంద్రం తన ప్రాజెక్టుగా పరిగణించి, విశేష సహాయం చేస్తున్నదని, అదే విధంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కేంద్రం సహాయం చేసిన పక్షంలో ఇతర రంగాలకు మనము ఎక్కువ సొమ్మును కేటాయించడానికి అవకాశం వుండేదని ఆయన అన్నారు.

పరిశ్రమల అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ, ప్రభుత్వ పరిశ్రమలు సక్రమంగానే పనిచేస్తున్నవని, కాని, మొదటి రెండు ప్రణాళిక కాలంలో ఆంధ్రకు న్యాయం జరగలేదని, రాష్ట్రాలమధ్య ఈ విషయంలో హెచ్చుతగ్గులు తొలగించాలని కేంద్రం నిర్ణయించి నప్పటికీ వాస్తవానికి అవి తగ్గడానికి బదులు పెరిగాయని మంత్రి అన్నారు.

ఇలా జరగడంవల్ల కేంద్రం మనపై శీతకన్ను వేసిందనిగాని. సవతితల్లి ప్రేమ చూపిస్తున్నదనిగాని అన్నవత్తంలో దానిని కాదనలేమని ఆయన అన్నారు.

అప్పటికీ కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామని, దాని ఫలితంగా భారీ విద్యుత్‌పరికరాల ఫ్యాక్టరీని యిచ్చినట్టు చెప్పారని, అంటేగాని మనకు న్యాయం జరుపుతున్నారనడానికి నిదర్శనం కనిపించడం లేదని ఆయన అన్నారు.

మంచినీటి పథకాల గురించి చెబుతూ, కావుల నిర్మాణానికై రెండవ ప్రణాళిక కాలంలో ఎక్కువగానే ఖర్చు చేసినా, ఇంకా అనేక ప్రాంతాలలో మంచినీటి సదుపాయాలు కలిగించవలసి వున్నదని మంత్రి చెప్పారు.

#### బంజర్ల పంపిణీ

బంజరు భూముల పంపకం గురించి వివరిస్తూ పెద్ద కార్యక్రమం జరిగిందని, అయినప్పటికీ ప్రతిపక్షాలు పని ఎందుకు జరగలేదని అంటున్నవో అర్థం కావడంలేదని మంత్రి ప్రశ్నించారు.

బంజరు భూముల పంపకానికి గడువు నిర్ణయించడ మంటే కలెక్టర్లు ఆ కార్యక్రమాన్ని త్వరితంగా అమలు జరపాలని ఆదేశించడానికేనని, కాని పక్షంలో 17 లక్షల ఎకరాల బంజర్ల పంపిణీ గడువు పెట్టి, దాని లోపలనే అదిపూర్తి కావాలనడం సాధ్యం కాని విషయమని ఆయన తెలిపారు.

గోదావరి ఆనకట్ట తలుపుల ఎత్తు పెంచే విషయంపై శుభ్యులు చేసిన సూచనల గురించి ప్రస్తావిస్తూ, ఈ సమస్యను కిందటి ప్రభుత్వం కూడా పరిశీలించిందని, తలుపుల ఎత్తును ఎక్కువచేస్తే అసలు ఆనకట్టకే ప్రమాదం వస్తుందన్న భయం కలిగిందని. అందుచేత తలుపుల ఎత్తు పెంచితే ఆనకట్ట నిలబడుతుందా లేదా అన్న విషయాన్ని పరిశీలించి, తగుసలహా నివ్వవలసిందిగా తాము కేంద్ర జల, విద్యుచ్ఛక్తి సంఘాన్ని కోరామని.

ఇంకా దానిపై అంతిమ నిర్ణయం తీసికోలేదని. ఏమైనా కొత్తగా బ్యారేజి కట్టుకోవడం మంచిదని తాను వ్యక్తిగతంగా భావిస్తున్నట్టు మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

కోర్టులలోని కేసులను ప్రభుత్వం ఉపసంహరించ కొంటున్నదని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు చేసిన విమర్శ గురించి ప్రస్తావిస్తూ, సాధారణంగా కేసులను ఎత్తివేసుకొనడం జరగడం లేదని, కాని రాజకీయ కారణాలవల్లగాని, కార్మిక వివాదాలలోగాని అభ్యర్థనపై ఇట్టి కేసులను తీసివేయడం మాత్రమే జరుగుతున్నదని ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం సెక్రటేరియెట్‌లో డైరెక్టర్ల కార్యాలయాలను కలిపివేయాలన పరిపాలన సంస్కరణల సంఘంవారు చేసిన సిఫారసు గురించి ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

విశాఖపట్నం, రాజమండ్రి, అమలాపురం పురపాలక సంఘాలు మురికినీటి పారుదల పథకాల నిర్వహణకై జీవితభీమా సంస్థ నుంచి అప్పులను సరిగా వాటికి హామీ నివ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి చెప్పారు.

నలభై అయిదు నిమిషాలపాటు చేసిన ప్రసంగంలో మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆదనంగా డబ్బు కావాలని సభ్యులు అందరు చెబుతున్నారని, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని అందరు కోరుతున్నారని, అయితే భూమిశిస్తు హెచ్చింపు ప్రతిపాదనను ప్రతిపక్షం ఎందుకు వ్యతిరేకిస్తున్నవో అర్థం కావడం లేదని విమర్శించారు.

శిస్తులు నూటికి నూరుపాళ్ళు పెరగడం వుండదని, అని 14, 20, 40, 60, వంతుల వరకు మాత్రమే భూములను బట్టి పెంచుతామని ఆయన అన్నారు.

రాష్ట్రాభివృద్ధి సాధన ప్రతిశాసన సభ్యుని భాధ్యత అని, అనవసరంగా ప్రజలను ఉద్రేక పరచవద్దు అని మంత్రి హెచ్చరిక చేశారు.

---

బాలాసూర్, జులై 3—గడచిన 20 రోజులలోను బాలాసూర్ పట్టణంలో కలరా వ్యాధి 22 మంది ప్రాణాలను బలిగొన్నట్టు ఇక్కడి ఆరోగ్య శాఖవారు తెలియ జేస్తున్నారు.

బాలాసూర్ పట్టణం దాని పరిసరప్రాంతాలలో ఈ అంటు వ్యాధి జూన్ 12 వ తేదీన ప్రవేశించింది సుమారు 75 మందికి ఈవ్యాధి సోకింది.

ఆరోగ్య శాఖ అధికారులు వ్యాధిని అదుపులోకి తేవడానికై తగు చర్యలు తీసుకొంటున్నారు.

## సోషలిస్టు ఫోరం కార్యక్రమాలు

### దేశవ్యాప్తంగా చేయడానికి ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, జులై 2— సోషలిస్టు ఫోరం కార్యక్రమాలను దేశవ్యాప్తం చేయడానికి ఉద్దేశించిన పథకాలను కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ నందా నాయకత్వం క్రింద ఏర్పడిన సంఘం పూర్తిచేసింది.

సోషలిస్టు ఫోరం లక్ష్యాలను ప్రజలలో వ్యాపింప చేయడానికి ప్రతి రాష్ట్రంలోను ఒక గోష్ఠి ఏర్పాటు చేయవలెనని ఉద్దేశించారు.

సోషలిస్టు ఫోరం. అధికారంకోసంప్రాకులాడే కాంగ్రెసువాదులకు ఆశ్రయం కాదనిసోషలిస్టు ఫోరం కార్యనిర్వాహకులు భావిస్తున్నారు.

ఈ ఫోరంలో సభ్యత్వం సోషలిస్టు లక్ష్యాల పట్ల సానుభూతిగల వారికి అందరకు లభిస్తుంది.

వేతనాలపై ఆధారపడి జీవిస్తున్నవ్యక్తులు ఈ ఫోరంలో సభ్యులుగా చేరవచ్చు. స్వయంగా సంపాదించుకొన కూడా ఇతరుల కష్టార్జితంపై ఆధారపడి జీవిస్తున్న వ్యక్తులకు ఈ ఫోరంలో సభ్యత్వం లభించదు.

## "మోనోయాక్షన్'లో డాక్టర్ చంద్రశేఖరం అద్భుత కృషి

### విజయవాడలో ప్రదర్శనకు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 2—ప్రఖ్యాత "మోనోయాక్టర్" డాక్టర్ చంద్రశేఖరం చేసిన కృషిని తెలిపే ప్రదర్శనకు నేడిక్కడ నిజాయవాద రేడియో స్టేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వి. బాలసుందరం ప్రారంభోత్సవం చేశారు.

రామమోహన లైబ్రరీ హాలులో జరిగిన ఈ ప్రారంభోత్సవ సభకు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షత వహించారు.

ఈ ప్రదర్శనలో డాక్టర్ చంద్రశేఖరం కృషికి సంబంధించిన గ్రంథాలు. పత్రికా ప్రచురణల నుంచి సేకరించిన కత్తిరింపులు, మేకప్ ఫోటోలు మొదలైనవి వున్నవి.

శ్రీ బాలసుందరం ప్రసంగిస్తూ "మోనోయాక్షన్"ను ప్రోత్సహించాలని, ప్రతి జిల్లాలోను "మోన్‌యాక్టర్ల"కు శిక్షణ నివ్వాలని చెప్పారు.

"మోనోయాక్షన్"లో డాక్టర్ చంద్రశేఖరం చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.

డాక్టర్ చంద్రశేఖరం అభివందనాలతో సభ ముగిసింది.

ఈ ప్రదర్శనం రామమోహన లైబ్రరీ హాలులో జులై 3, 4 తేదీలలో ప్రతిరోజు సాయంకాలం నాలుగు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటలవరకు వుంటుంది.

## నేడే ప్రధాని నెహ్రూ శ్రీనగర్ పయనం

న్యూఢిల్లీ, జులై 2— కాశ్మీర్‌లో వారం రోజులపాటు విశ్రాంతి తీసుకొనడానికి ప్రధాని నెహ్రూ బుధవారం నాడు శ్రీనగర్ వెడతారు.

ఆయన ఆ వారంలో ఎక్కువ భాగం పాహల్‌గామ్‌లో గడుపుతారు.

ఈ వారం రోజులలో ముఖ్యమైన ప్రభుత్వ వ్యవహారాలను హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నిర్వహిస్తారు.



హైదరాబాద్‌లో మొన్న వరదల నిరోధంపై మధ్యప్రాంతీయ గోష్ఠికి గవర్నర్ శ్రీ సచార్ ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

## "ఆధునిక బెంగాల్ నిర్మాత డాక్టర్ రాయ్"

### కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని నెహ్రూ జోహార్లు

న్యూఢిల్లీ, జులై 2—

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ డాక్టర్ బి. సి. రాయ్ ఆధునిక బెంగాల్ నిర్మాత అని, ఆయన మహామహుడని, బెంగాల్ పై ఆయన ప్రభావం తిరుగు లేనట్టిదని జోహార్లు అర్పించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నేడిక్కడ ప్రత్యేక సమావేశం జరిపి డాక్టర్ బి. సి. రాయ్, శ్రీ పురుషోత్తందాస్ టాండన్‌ల మృతికి తమ సంతాపాన్ని వ్యక్తి పరుస్తూ రెండు తీర్మానాలు చేసింది.

ఆ తీర్మానాన్ని ఆమోదించడానికి ముందు సభ్యులు ఒక నిమిషం నేపు మౌనం పాటించారు.

ఆ సమావేశంలో ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ నిన్న నిర్యాణం చెందిన ఇద్దరు నాయకులలోను సభ్యులకు సన్నిహిత సంబంధం వుందని, వారు తమ సహచరులని, ఇద్దరూ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర నిర్వహించారని కొనియాడారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"టాండన్‌జీ మృతి ఆకస్మికరంకాదు. ఆయన చాలాకాలం నుంచి ఆనారోగ్యంతో బాధపడుతున్నందున మరణం ఆయనకు ఉపశమనమే కలిగించి వుండవచ్చు.

"డాక్టర్ రాయ్‌తో మొన్ననే ఇక్కడ వున్న కొంతమంది మిత్రులు మాట్లాడారు.

"ఆయన వయోవృద్ధుడైనప్పటికీ ఆయన యవ్వనోత్సాహం కొద్దిమందిలో మాత్రమే వుంటుంది.

"ఆయన మరణం తలపని తలంపుగా జరిగి చాలా దిగ్భ్రాంతి కలిగించింది. ఆయన ఆరోగ్యం సరిగా లేదుకాని ఆయనను చూసినవారెవ్వరూ ఇంత త్వరలో మరణిస్తారని ఆనుకోలేదు.

"బెంగాల్ విభజన జరిగినప్పటినుంచి దాని పునర్నిర్మాణంకోసం ఆయన అసమానమైన కృషి సల్పారు. దేశంలో మరే ప్రాంతానికీ లేనన్ని సమస్యలు, చిక్కులు బెంగాల్ రాష్ట్రానికి ఉన్నవి.

"ఆ సమస్యలను ఆయన ధైర్య సాహసాలతో ఎదుర్కొన్నారు. గత 15 సంవత్సరాలనుంచి బెంగాల్‌పై ఆతని ప్రభావం ప్రతి ఒక్కరికీ కానవస్తున్నది.

"డాక్టర్ రాయ్ గుణగణాలను గురించి అభివర్ణించడం సాధ్యంకాదు.

"ఆయనలోని యువకోత్సాహం ఆయనను మనకు ప్రేమాస్పదుడ్ని చేసింది. ఆయన లేనిలోటు తీరదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

"ఇటువంటి దుస్సంఘటనలు జరిగినప్పుడు ఆ భారాన్ని మోయడానికి మనము సిద్ధంగా వుండాలి. మన బెంగాల్ మిత్రులు ఆ వార్తవల్ల దిగ్భ్రాంతి చెందినప్పటికీ డాక్టర్ రాయ్ ఏ ఆశయాలకు తన జీవితాన్ని అంకితం చేశారో ఆ ఆశయ సిద్ధికి కృషి చేయాలి.

"ఆయన మనలో చాలా మందికి ప్రియతమ మిత్రుడు ఆయన నాకుగత 44 సంవత్సరాల నుంచి బాగా తెలుసు"

### శ్రీ జి. ఎస్. రాజుగారి సంతాప ప్రకటన

విజయవాడ, జులై 2 — కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాసు టాండన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ రాయ్‌ల మృతికి సంతాపం తెలుపుతూ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ జి.ఎస్. రాజు నేడొక ప్రకటన చేశారు.

డాక్టర్ రాయ్ కాంగ్రెస్ అగ్రనాయకులకు రాజకీయ సలహాదారుగా మాత్రమేకాక, వైద్య సలహాదారుగాకూడా వుంటూ వచ్చారని, ఆయన మాటకు గాంధీజీ, సర్దార్ పటేల్, మోతీలాల్ నెహ్రూలు ఎంతో విలువ నిచ్చేవారని శ్రీ రాజు తమ ప్రకటనలో వివరించారు.

డాక్టర్ రాయ్ అంతర్జాతీయప్రఖ్యాతి చెందిన వైద్యుడని, ఇటీవల డాక్టర్ రాజేంద్రప్రసాదికు అస్వస్థతగా వున్నప్పుడు ఎప్పటికప్పుడు డాక్టర్ రాయ్ వైద్య సలహాను తీసుకొనడం జరిగిందని ఈ ప్రకటనలో పేర్కొన బడింది.

పశ్చిమ బెంగాల్‌లో వామపక్షాలకు ఎంత బలమున్నప్పటికీ, అక్కడ కాంగ్రెస్‌ను అవి ఏమీ చేయలేకపోయినప్పుడు అందుకు డాక్టర్ రాయ్ సమర్థమైన నాయకత్వమే కారణమని ఆయన అన్నారు.

శ్రీ టాండన్ ఆకలంకమైన, స్వార్థరహితుడైన దేశ భక్తుడని, కాంగ్రెస్ హైకమాండ్‌తో ఎన్ని అభిప్రాయ భేదాలు వచ్చినప్పటికీ, తుదకు కాంగ్రెస్ అధ్యక్షపదవికే రాజీనామా చేయవలసి వచ్చినప్పటికీ, సంస్థ వట్ల ఆయన భక్తి విశ్వాసాలు చెక్కుచెదర లేదని, ఆయనలోని ఈ ఉత్తమ గుణం కాంగ్రెసు వాదులందరికీ ఆదర్శప్రాయమైనదని శ్రీ రాజు వివరించారు.

---

పాట్నా, జులై 2 — పసిఫిక్ మహా సముద్రంలో అణ్వస్త్ర పరీక్షలు జరుగుతున్న ప్రాంతంలోకి శ్రీ జయప్రకాశ్ నారాయణ నాయకత్వాన ప్రపంచ శాంతి సేన వాలంటీర్ల దళంగల నౌకను పంపవలెనన్న ప్రతిపాదనను ప్రస్తుతానికి విరమించవచ్చునని నేడిక్కడ తెలియ వచ్చింది.

## ఆర్థిక సమస్యల పరిశీలక సంఘం

### నియమించవలెనని కేంద్రానికి శ్రీ కృష్ణమాచారి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, జులై 2— ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను సమీక్షించి వాటికి పరిష్కార మార్గం సూచించే నిమిత్తం ప్రభుత్వంతో సంబంధం లేని 12 మంది నిపుణులతో ఒక సంఘాన్ని నియమించవలెనని కేంద్రమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి కేంద్ర ప్రభుత్వానికి సూచించినట్టు తెలుస్తున్నది.

"పెద్ద వ్యాపార సంస్థలతో సంబంధించిన వారిని ఈ నిపుణుల సంఘంలో సభ్యులుగా నియమించరాదని శ్రీ కృష్ణమాచారి స్పష్టం చేశారట.

## మైసూరుప్రాంతంలో సెప్టెంబర్ పరీక్షలు

### రద్దుచేసే విషయమై కమిటీ నియామకం

మైసూరు, జులై 3—ఈమధ్య జరిగిన మైసూరు విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ సమావేశంలో ప్రీ యూనివర్సిటీ తరగతిలో జనరల్ ఎడ్యుకేషన్ (ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీలలో హ్యూమన్ అవేర్‌నెస్) తీసివేయడంపై చర్చి జరిపారు. ఆగస్టు నెలలో ప్రత్యేకంగా జరుపబోయే అకడమిక్ కౌన్సిల్ సమావేశంలో ఒక తీర్మానం చేయడానికి నిర్ణయించారు. జనరల్ ఎడ్యుకేషన్ బోర్డు ఆఫ్ స్టడీస్ వారుతమవిషయంలోచర్చించి, ఇది పి.యు.సి. విద్యార్థులకు ఎక్కువ భారమని నిర్ణయించి దీనిని తీసివేయాలని సిఫార్సు చేశారట.

సెప్టెంబర్-అక్టోబరు లలో జరిపే విశ్వవిద్యాలయ పరీక్షలను ఇకమీదట రద్దుచేసి, మార్చిలో ఒకే ఒక పరీక్ష పెట్టాలనే విషయంపై చర్చ జరిగింది. దీని అంతిమ నిర్ధారణకి ఒక ప్రత్యేక కమిటీని అకడమిక్ కౌన్సిల్ నియమించింది.

సెప్టెంబరు పరీక్ష లున్నాయిగదా అని విద్యార్థులలో ఒక తాత్సార మనోభావం పెరుగుతున్నదని, చదువు సన్నగిల్లుతున్నదని సభ్యులు అభిప్రాయపడ్డారు. అందుకని ఒకే ఒక మార్చి పరీక్ష వుంటే ఇది చక్కబడుతుందని వీరి అభిప్రాయం.

పి. యు. సి. సైన్సు విద్యార్థులు కూడా డిగ్రీ కోర్సులో ఆర్ట్స్ సబ్జక్టు తీసుకొనడానికి అకడమిక్ కౌన్సిల్ అనుమతిచ్చింది.

ప్రైవేటుగా పరీక్షలకు వెళ్లే పద్ధతిని మైసూరు విశ్వవిద్యాలయం ఆమోదించలేదు. వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ నిత్యానం అధ్యక్షత వహించారు.

---

లియోవాల్డ్‌విల్, జులై 2—కాంగో సమస్యను తిరిగి ఐక్యరాజ్యసమితి చర్చకు నివేదించడానికి తమమంత్రులు ఇద్దరులండన్‌లోని తమహోత్య ప్రతినిధి శ్రీథామస్ కాంక్ న్యూయార్కు వెడతారని కాంగో ప్రధాని శ్రీ అదౌలా నిన్నఇక్కడ తెలియజేశారు.

## బ్రహ్మపుత్ర వరదలకు 47 మంది బలి

గౌహతి, జులై 2 —అస్సాం లోయలో బ్రహ్మపుత్ర, దాని ఉపనదుల వరదలవల్ల ఇప్పటికి 47 మంది చనిపోయినట్టు అనధికార వర్గాలు వెల్లడించినవి.

తేజ్‌పూర్ జిల్లాలో 14 మంది. లక్ష్మీపూర్‌లోపదిమంది, డిబ్రుఘర్‌లో 14 మంది, కచార్ ఎనిమిదిమంది, నౌగాంగ్‌లో ఒకరు చనిపోయారు.

ఈ వార్తలను అధికారులు ఇంకా ధ్రువీకరించలేదు

కామరూప్ జిల్లాలోని మొత్తం 20 లక్షల జనాభాలో మూడు లక్షల ఎనభైవేల మందికి ఈ వరదలవల్ల తీవ్రనష్టం వాటిల్లినదని అధికారుల ప్రాథమిక అంచనాలు తెలియ జేస్తున్నవి.

## ఆకాశవాణి హిందీ కార్యక్రమాలు

### ఉరుదు, ఇంగ్లీషు పదాలను కలుపరాదట

న్యూఢిల్లీ, జులై 3—నిన్న ఆర్య సమాజ్ ఆధ్వర్యాన ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఆకాశవాణి ప్రసారం చేసే హిందీ కార్యక్రమాలలో ఉరుదు, ఇంగ్లీషు పదాలు ప్రవేశపెట్టడానికి నిరసన తెలియజేయబడింది.

హిందీని సులభ గ్రాహ్యం చేయాలన్న పేరుతో, ఉరుదు, ఇంగ్లీషు పదాలు దానిలో కలపడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఈ సభలో ఆమోదింపబడిన ఒక తీర్మానంలో వివరింపబడింది.

ప్రస్తుతం ఆకాశవాణి ప్రసారం చేస్తున్న హిందీ దేశంలోని ప్రజలందరికీ సులభగ్రాహ్యంగా ఉన్నందున దానినే కొనసాగించాలని ఈ సభ విజ్ఞప్తి చేసింది.

ఈ సభకు ఆర్యప్రతినిధి సభ అధ్యక్షుడు స్వామి ధృవానంద అధ్యక్షత వహించారు.

శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ మృతికి సంతాపం ప్రకటిస్తూ ఈ సభ మరొక తీర్మానం చేసింది.

## ఉస్మానియా పి.హెచ్. డి. డిగ్రీలు

హైదరాబాద్, జులై 3— ఉస్మానియా విశ్వవిద్యాలయం వైద్య కళాశాలలో వృక్షశాస్త్రం లెక్చరర్ శ్రీ కె. వెంకట నరసింహారావు వృక్షశాస్త్రంలో పరిశోధన చేసి తమ వ్యాసములను సమర్పించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం ఈయన పి. హెచ్. డి. డిగ్రీకి అర్హులని ప్రకటించింది.

సికింద్రాబాద్ ఆర్ట్సు, సైన్సుకళాశాలలో తెలుగు లెక్చరర్ శ్రీ కె. సుప్రసన్నాచారి "రామరాజ భూషణుడు-ఆయన గ్రంథాలు" అన్న అంశంపై పరిశోధనచేసి వ్యాసములను సమర్పించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈయన పి.హెచ్. డి. డిగ్రీకి అర్హులని ప్రకటించింది.

## నెల్లూరులో సర్వేపల్లి కాలువపై వంతెన

### నిర్మించాలని ప్రభుత్వానికి పురపాలక సంఘం విజ్ఞప్తి

నెల్లూరు, జులై 3— తమ వార్డులలో వీధి దీపాలు, పంపులు, రోడ్ల నిర్మాణం విషయంలో తాము సూచించిన ప్రతిపాదనలను అమలు జరప నందుకు నిరసనగా నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష సభ్యులు అయిదుగురు మొన్న పురపాలక సంఘ సమావేశం నుంచి వాకౌట్ చేశారు.

నెల్లూరు పురపాలక సంఘ సమావేశం గత నెల 30వ తేదీన అధ్యక్షుడు శ్రీ ఎస్. మహబూబ్‌ఖాన్ అధ్యక్షతన జరిగింది.

1960-61 సంవత్సరంలో నెల్లూరుమున్సిపాలిటీ పరిపాలన నివేదికపై ప్రభుత్వ సమీక్షను ఈ సమావేశంలో చదివారు.

నెల్లూరు మున్సిపాలిటీ పరిపాలనమొత్తం మీద సంతృప్తి కరంగా వున్నట్టు ప్రభుత్వం తన సమీక్షలో తెలియజేస్తూ, ఆర్థిక స్తోమత కై పన్నుల వసూలు కార్యక్రమానికి మున్సిపాలిటీ ఆధిక ప్రాధాన్యతనివ్వాలని సూచించింది. ద్రవయనేజి, పారిశుద్ధ్య సౌకర్యాలు కలిగించడానికి కృషి చేయాలని, మున్సిపల్ ప్రాంతంలో కంకర రోడ్లు లేనిచోట ఉత్తమైన కంకరరోడ్లు నిర్మాణానికి ఒక పథకం తయారు చేయాలని ప్రభుత్వం ఈ సమీక్షలో సూచించింది. కాలహరణం లేకుండా టౌన్ ప్లానింగ్ పథకాలను అమలు జరపాలని కూడా ప్రభుత్వం సూచించింది.

ఎద్దుల రేవుపద్ద సర్వేపల్లి కాలువపై వంతెన నిర్మాణానికి అంచనాలు తయారు చేసి, దాని నిర్మాణం వెంటనే ప్రారంభించవలసింది. పబ్లిక్‌వర్క్సు శాఖకు సూచించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించారు. ఈ వంతెన నిర్మాణానికి 15 వేల రూపాయలు పరకు ఖర్చు కావచ్చునని మ్యునిసిపల్ ఇంజనీర్ అంచనా వేశారు.

## నెల్లూరు రోటరీక్లబ్ దశమ వార్షికోత్సవం

నెల్లూరు, జులై 3— స్థానిక రోటరీ క్లబ్ సమావేశం క్లబ్ ఆవరణలో గత గురువారం జరిగింది. శ్రీ జి. బాలకృష్ణారెడ్డిని ఈ సమావేశంలో క్లబ్ అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

డాక్టర్ పి. సి. రెడ్డి. శ్రీ సి. రామకృష్ణ, శ్రీ పి. నరసింహగారలను వరుసగా ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారులుగా ఎన్నుకొన్నారు.

ఈ సందర్భంలోనే క్లబ్ దశమ వార్షికోత్సవం జరిగింది.

క్లబ్ అధ్యక్షపదవిని విరమిస్తున్న శ్రీ ఎస్. శంకర్ అధ్యక్షత వహించారు.

కొత్త కార్యవర్గానికి, అతిథులకు శ్రీ శంకర్ స్వాగతం చెప్పారు.

మాజీ కార్యదర్శి శ్రీ అబ్దుల్లాఖాన్ నివేదిక చదివారు. శ్రీయుతులు ఎం. వి. నుబ్బారావు, జి. బాలకృష్ణారెడ్డి, కూడా ప్రసంగించారు. ఉపాధ్యక్షుడు శ్రీ వై. వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు.

## "మానవునిలో కళాదృష్టి పెరగడం అవసరం"

### నవ ప్రపంచ నిర్మాణానికి ఇది దోహదం కాగలదని శ్రీ జి. ఎస్. రాజు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జులై 2—

మానవునిలో కళాదృష్టి పెరగడం అవసరమని, అలా జరిగినప్పుడు సంకుచితత్వం, విద్వేషం స్వార్థాలకు తావులేని నవ ప్రపంచం ఆవిర్భవించగలదని లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు నేడిక్కడ వక్కాణించారు.

ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమీ, ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్సు (విజయవాడ) ఆధ్వర్యాన ఏర్పాటైన చిత్రకళా ప్రదర్శనకు ఆయన నేటి సాయంత్రం ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

గాంధీనగరంలోని రైసుమిల్లర్ల అసోసియేషన్ హాలులో జరిగిన ఈ ప్రారంభోత్సవ సభకు పురప్రముఖులు, పెక్కుమంది కళాకారులు, అభిమానులు హాజరైనారు.

ఈ సందర్భంలో శ్రీ రాజు ప్రసంగిస్తూ బ్రిటిష్ పరిపాలనకు పూర్వం మన దేశంలో కళలను అటు ప్రభుత్వం, యిటు ప్రజలుకూడా విశేషంగా ఆదరించేవారని, ఆ రోజులలో మన శిల్ప, చిత్రకళలు జావా, బోర్నియో, వియత్నాం, కంబోడియామొదలైన విదేశాలకు కూడా వ్యాపించినట్టు అక్కడి కళాఖండాలను చూస్తే బోధపడుతుందని అన్నారు.

పూర్వం రాజాంతఃపురాలలో రాకుమారులకు లలిత కళలలో ప్రావీణ్యం అలవడజేసేవారని ఆయన చెప్పారు.

జాతీ

## విజయవాడ హైస్కూల్స్‌లో కొత్త సెక్షన్లు

### రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి

విజయవాడ, జులై 3 — విజయవాడలోని హైస్కూల్స్‌లో మేనేజిమెంటువారు తగు వసతిని కల్పించిన పక్షంలో అత్యవసరమైన తరగతులకు అదనపు సెక్షన్‌లు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ డైరెక్టర్ అనుమతించినట్టు అధికారిక రీత్యా తెలియవచ్చింది.

## ప్రమాదానికి లోనైన అల్లుని చూడబోగా మామకు ప్రమాదం

నూజివీడు, జులై 3—విజయవాడనుంచి సరుకులతో నూజివీడు వస్తున్న లారీపైన కూర్చున్న క్లీనరు. నున్న గ్రామంవద్ద ఒక మలుపులో కుదుపువల్ల జారి క్రిందపడగా రహదారిపై నున్న రాళ్ళ తలవెనుక భాగమునకు తగిలి బలమైన గాయాలు తగిలాయి వెంటనే అతనిని స్థానిక గిడుగు మెమోరియల్ హాస్పటలులో చేర్చారు. అయితే అతడు 29వ తేదీన మృతి చెందాడు.

ఈ ప్రమాదవార్తను తెలుసుకొని, పెదఆవుటపల్లి సమీపగ్రామంనుంచి అతని అత్తమామలు, భార్య ఒక జీపులో వస్తుండగా జీపునకు ప్రమాదవశాత్తు ఒక లారీ వీరవల్లి సమీపములో గ్రుద్దుకొని అతని మామకు కుడి భుజానికి దెబ్బ తగిలి స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.

## గుడివాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ కార్యవర్గం ఎన్నిక

గుడివాడ, జులై 3 — స్థానిక రాజేంద్రనగర్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీవారు జూన్ 27 వ తేదీన ఇక్కడ సమావేశమై ఈ క్రింది వారితో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

డాక్టర్ పొట్లూరి లక్ష్మీనరసింహారావు (అధ్యక్షుడు). శ్రీ రావి శోభనాద్రిచౌదరి (కార్యదర్శి). శ్రీ జాస్తి వీరరాఘవయ్య (సహాయకార్యదర్శి). శ్రీయుతులు కోగంటి రాజబాబయ్య, డాక్టర్ త్రిపురనేని వెంకటేశ్వరరావు, ఆడుసుమిల్లి రామమోహనరావు, వీరమాదనేని సుబ్బారావు, గోపరాజు సాంబశివరావు (సభ్యులు).

## శ్రీ కొప్పురావూరి రోశయ్య మృతి

విజయవాడ, జులై 3— ఇక్కడికి పన్నెండు మైళ్ళ దూరంలోగల కంకిపాడులో జూన్ 28 వ తేదీన ప్రముఖ పుగాకు వ్యాపారి కొప్పురావూరి రోశయ్య మృతి చెందారు. వారికి సానుభూతి తెల్పుతూ ఉదయం 12 గంటలవరకు వ్యాపార సంస్థలన్ని మూసివేయ బడినవి. పుగాకు దుకాణాలు, బట్టల వర్తకులు మాత్రం సంపూర్ణ హర్తాలు జరిపారు.

## ధరవరలు

### బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 3—

విజయవాడలో :

| | |
|---|---|
| బంగారం పాట్లా (10 గ్రాములు) | 126 25 |
| .. మూసా | 125-75 |
| సవరన్ | 100-50 |
| వెండి 1 కి॥ గ్రా॥ | 213-00 |
| .. 10 గ్రా॥ | 2-20 |
| మద్రాసులో : బంగారం రెడీ | 128-00 |
| ఫార్వర్డ్ | 125-75 |
| సవరన్ | 99-50 |
| వెండి 1 కి॥ 11 గ్రా॥ | 218-50 |
| వెండి 10 గ్రా॥ | 2-25 |
| కలకత్తాలో : వెండి రెడీ | 213-72 |
| వెండి ఫార్వర్డ్ | 213-63 |
| సవరన్ | 99-50 |
| బొంబాయిలో : బంగారం రెడీ | 125-65 |
| ఫార్వర్డ్ | 124-25 |
| సవరన్ | 97.75 |
| వెండి రెడీ | 214-00 |
| ఫార్వర్డ్ | 215-05 |

### బొంబాయి మార్కెట్

| | |
|---|---|
| ఆముదం | 164-00 |
| వేరుశనగ | 219-75 |
| ఆవిసెగింజలు | 40-25 |
| పత్తిగింజలు | 108-50 |

### కొబ్బరికాయ ధరలు

| | |
|---|---|
| విజయవాడలో : కొత్తవి వెయ్యి | 170-00 |
| వండువి .. | 192-00 |
| అమలాపురంలో : కొత్తవి వెయ్యి | 145-00 |
| వండువి .. | 170-00 |
| రాజమండ్రిలో | రు. 180-00 |
| పాలకొల్లులో | రు. 180-00 |

### అంబాజీపేట కురిడీకాయ ధరలు

| | |
|---|---|
| గండేరా (1000 కి) | రు. 275-00 |
| గండేరా చిన్నకాయ | రు. 230-00 |
| గటగటా .. | రు. 264-00 |

### గోతాముల ధరలు

| | |
|---|---|
| గోతాములు 100 కి : డిండ్లు. | 139-00 |
| ఫార్వర్డ్ జులై | 118-50 |
| బారసంచులు 10 కి : | 118-00 |

## నాసనమండలి ఎన్నికలు

### పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాలలో 8 వ తేదీన పోలింగు

హైదరాబాద్, జులై 3— రాష్ట్రంలోని వివిధ పట్టభద్రుల నియోజకవర్గాలలో శాసనమండలి అభ్యర్థుల ఎన్నికకు ఈనెల ఎనిమిదవ తేదీన పోలింగు జరుగుతుంది.

సర్కారు జిల్లాల ఉత్తర నియోజకవర్గంనుంచి ఈ క్రింది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

వీరు శ్రీయుతులు కె. సర్వేశ్వరశాస్త్రి, జి. అచ్యుతరామరాజు. టి. దేవికనందనరావు. ఎన్. సోమయాజులు, వి. సూర్యనారాయణమూర్తి, ఎస్. సూర్యప్రకాశరావు

సర్కారు జిల్లాల కేంద్రనియోజకవర్గం : శ్రీయుతులు కె. సుబ్బారావు, కె. సత్యనారాయణమూర్తి, టి. కనకరాజు, పి. సత్యనారాయణ, ఎమ్. వి యన్. పాపాజిరావు వై. వెంకటకృష్ణారావు, అర్. వి. రామారావు, ఎస్. శ్రీరామారావు.

సర్కారు జిల్లాల దక్షిణ నియోజకవర్గం; శ్రీయుతులు నిడింపల్లి నరసింహారావు కె. దామోదరయ్య, టి ఎస్. రామారామారావు, ఎమ్. పి. నరసిరెడ్డి, వి. గోపాలకృష్ణమూర్తి, వి. మీనయ్య, శ్రీమతి పి. లీలావతి.

సర్కారుజిల్లాల ఉపాధ్యాయుల ఉత్తర నియోజకవర్గం : శ్రీయుతులు టి. పి. వి. కూర్మాచార్యులు, తెన్నేటి వెంకటరామమూర్తి, డి. రామమూర్తి, అర్. సుబ్బయ్య

సర్కారుజిల్లాల కేంద్ర ఉపాధ్యాయ నియోజకవర్గం : శ్రీయుతులు ఎ. లక్ష్మీనరసింహమూర్తి, జె. పురుషోత్తం, డి. ఎస్. సుబ్రహ్మణ్యం, బి. యజ్ఞేశ్వర సోమయాజులు, ఎమ్. అన్నప్ప సోమయాజులు. ఏన్. వి. ఎస్. రామశర్మ.

కృష్ణాజిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గం : శ్రీయుతులు బి. రాజారావు, వెంపటి పురుషోత్తం, ఎస్. కృష్ణమూర్తి, పి. శ్రీరామమూర్తి.

గుంటూరుజిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గం : శ్రీయుతులు ఎ. రామకృష్ణారావు, కె. నరసింగరావు జి. రాజరత్నం, సి. లక్ష్మయ్య, పి. సత్యనారాయణ, చి. వేమారెడ్డి, ఎమ్. భగవంతరావు.

తెలంగాణ తూర్పు ఉపాధ్యాయ నియోజకవర్గం : శ్రీయుతులు పొలసాని నరసింగరావు కె. సుందరరామరావు.

## తాడేపల్లిగూడెంలో ప్రాథమిక పాఠశాలల వార్షికోత్సవం

తాడేపల్లిగూడెం, జులై 3 — స్థానిక మునిసిపల్ ప్రాథమిక పాఠశాలల ద్వితీయ వార్షికోత్సవం సందర్భంలో జూన్ 29వ తేదీన నాటకోత్సవం జరిగింది.

పశ్చిమ గోదావరిజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యు. ఎస్. బాబాజీ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు డి. వెంకటస్వామి నాయుడు, ఎస్. వి. అప్పారావు. జి. గోపాలస్వామి తదితరులు ప్రసంగించారు.

శ్రీ బాబాజీ పిల్లలకు బహుమతులు పంచిపెట్టారు.

ఈ సందర్భంలో చైర్మన్ డాక్టర్ కోదే వెంకటరావుకు, కౌన్సిలర్లకు విందు చేశారు.

## తాడేపల్లిగూడెం సమీపంలో హత్య

తాడేపల్లిగూడెం, జులై 3—రాజమహేంద్రవరపు పెదమెరకన్న అనే వాకలి గతనెల 28 వ తేదీన పెదసంద్రకొలనులో దేవిసెట్టి గోవిందుడు అనే వ్యక్తిని హత్య చేసినట్టు తెలుస్తున్నది.

హతునికి హంతకుని భార్యతో అక్రమ సంబంధం వున్నదట. హంతకుడు పరారీలో వున్నట్టు కూడా తెలుస్తున్నది. స్థానికపోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వెంకటేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.

## నవభారతి గురుకులంలో సారస్వత సమితికి ప్రారంభోత్సవం

రాజమండ్రి. జులై 3 — గత నెల 26వ తేదీన స్థానిక శ్రీ నవభారతి గురుకుల పాఠశాల సారస్వత సమితి ప్రారంభోత్సవం జరిగింది. సభాధ్యక్షులు శ్రీ తన్నీరు బుల్లెయ్య పాండ్య వాఙ్మయ బ్రహ్మ శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య గారిని సభికులకు పరిచయం చేశారు. శ్రీ బలరామ కృష్ణయ్యగారు తమ ప్రసంగంలో "వాతావరణము, ప్రకృతి సౌందర్యము, భవనములు, శ్రీ నవభారతి గురుకులానికు తగినమున్నవని, ఇది రవీంద్రనాథ ఠాగూర్ ఆశయములను సంపరచుకొని శ్రీ బుల్లెయ్యగారు కట్టినట్టున్నదని పూర్వకాలపు గురుకుల విద్యాభ్యాస శిక్షణ క్రమమును గుర్తుకు తెచ్చుచున్నదనిఅన్నారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ కొట్టి నరసింహారావుగారి వందనసమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

మహారాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాన నడుస్తున్న నాగపూర్ మోడల్ మిల్స్ కార్మికులకు 1960-61 సంవత్సరం బోనసు ఇవ్వడానికి మేనేజిమెంట్ వారు అంగీకరించినట్టు నాగపూరు వార్త.

శ్రీ గ్రంధి కన్నయ్యపంతులు షష్టిపూర్తి మహోత్సవానికి అధ్యక్షత వహించిన కేంద్ర సమాజాభివృద్ధిశాఖ ఉప మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి రజత ఫలకంపై వ్రాయబడిన సన్మానపత్రాన్ని శ్రీ పంతులుగారికి సమర్పించినప్పటి ఫొటో

## సంచార వైద్యశాలల ద్వారా క్షయవ్యాధి నిర్మూలన కృషి

### మంగళగిరి సభలో మాట్లాడుతూ కేంద్ర ఉపమంత్రి కర్నల్ రాజుగారి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జులై 3—

మనదేశంలో ప్రస్తుతం 20 లక్షల మంది క్షయవ్యాధి పీడితులు కలరని, వీరికి సంచార వైద్యశాలలద్వారా చికిత్సకు ఏర్పాట్లు చేయించాలని కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి కర్నల్ డి. ఎస్. రాజు ఇక్కడికి సమీపంలోని మంగళగిరిలో మాట్లాడుతూ అన్నారు.

మంగళగిరి క్షయ ఆసుపత్రిలోని ఐసొలేషన్ వార్డుకు ఆయన నేటి ఉదయం శంకుస్థాపన చేశారు.

క్షయ ఆసుపత్రి ఆవరణలో జరిగిన ఈ సభకు వైద్యశాఖ డైరెక్టర్ మేజర్ కె. ఎన్. రావు అధ్యక్షత వహించారు.

ఐసొలేషన్ వార్డుకు వేదోక్తంగా శంకుస్థాపన చేసిన విదుష కర్నల్ రాజు ప్రసంగిస్తూ ఇలా అన్నారు :

"కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజాసంస్థలు ఈ క్షయ ఆసుపత్రికి తోడ్పడుతున్నందుకు చాలా సంతోషం.

"మేజర్ రావు క్షయవ్యాధి నిర్మూలనకు మన రాష్ట్రంలో చాలా కృషి చేశారు.

"దేశంలో 20 లక్షల మంది క్షయవ్యాధి పీడితులువున్నారు. వీరందరికీ ఆసుపత్రులలో చికిత్స చేయడం కష్టం. నిజానికి, వీనిలో అయిదులక్షల మందికేఆసుపత్రులలో చికిత్స అవసరం. దీనికి కూడా ఎన్నోకోట్లు కావాలి. అందువల్ల, సంచార వైద్యశాలల ద్వారా క్షయవ్యాధి పీడితులకు చికిత్స చేయడం అవసరం.

"క్షయవ్యాధిని నిర్మూలించే స్ట్రెప్టో-మైసిన్ ఖరీదు పదేళ్ళక్రితం చాలా ఎక్కువగా వుండేది. ఇప్పుడు మనదేశంలో దీన్ని ఎక్కువగా ఉత్పత్తి చేయలేకపోయినా,అది చౌకగా పది ఆణాలు, ముప్పావలాకు లభిస్తున్నది.

"పదేళ్ళక్రితం క్షయ కుదరని వ్యాధికింద లెక్క. అప్పుడు దీనికి చికిత్స చేయడానికి వైద్యులు కూడా వెనుకంజ వేశారు. ఇప్పుడు క్షయవల్ల ఎవ్వరు మరణించడంలేదు. దాన్ని ఇంచుమించు అదుపులోకి తీసుకువచ్చారు.

"క్షయవ్యాధి నిర్మూలనకు ఔషధాలవల్లనే ప్రయోజనం లేదు. మంచి ఆహారం, గాలి కావాలి. అట్టి పరిస్థితులు మనదేశంలో లేవు.

"మనదేశం నాలుగైదు సంవత్సరాలలో మందుల విషయంలో స్వయం పోషకం కాగలదని నాఅభిప్రాయం. హైదరాబాద్, మద్రాసు, ఋషికేశంలో మందుల ఫ్యాక్టరీలు ఏర్పరుతున్నాయి.

ఇంటింటికీ వెళ్ళి క్షయవ్యాధి పీడితులకు సంచార వైద్యశాలలు చికిత్స చేసేవట్లలో మద్రాసులో మంచి పరితాలు కలిగాయి

"క్షయవ్యాధి నిర్మూలనకు కేంద్రం శాయశక్తులా కృషి చేస్తున్నది."

అంతకు పూర్వం ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీ రాజగోపాలన్ నివేదిక సమర్పించారు.

మేజర్ కె. యస్. రావు, ప్రసంగిస్తూ తృతీయ పథకంలో ఆరోగ్య పథకాలను సమర్థంగా అమలు పరచాలని ప్రధాని నెహ్రూ సంకల్పించారని, అందువల్లనే ఆయన ఆరోగ్యశాఖకు ఇద్దరు ప్రముఖ డాక్టర్లను - డాక్టర్ సుశీలా నయ్యర్, కర్నల్ రాజు గార్లను - మంత్రులుగా నియమించారని అన్నారు.

క్షయ వ్యాధుల నిర్మూలనకు అవసరమైన సౌకర్యాలు నిన్నటి నుంచి సమకూర్చబడుతున్నాయి. మందులకొరత వుందని ఆయన అన్నారు. క్షయవ్యాధి నిర్మూలన ఔషధాలను చౌకగా ఉత్పత్తి చేయాలని, అవి అతి పేద వారికికూడా అందుబాటులో వుండేటట్టు చూడాలని ఆయన చెప్పారు.

క్షయవ్యాధి నిర్మూలన మన సభ్యతకు గీటురాయి అని ఆయన అన్నారు.

స్థానిక ప్రముఖులు శ్రీ కాకుమంచి వెంకటసుబ్బయ్య చౌదరిగారు మాట్లాడుతూ, ఇక్కడి క్షయవ్యాధి పీడితులను చూడడానికి వచ్చేవారిబందువుల నిమిత్తం విశ్రాంతి మందిరాన్ని నిర్మించే నిమిత్తం తాను అయిదువేల రూపాయల విరాళ మివ్వదలిచానని. ఈ మందిర నిర్మాణానికి కేంద్రం ఆసుపత్రిలోపల అనుమతించాలనికోరారు. మంగళగిరికి ఎనిమిది మైళ్ళలోపల వుండేవారికి ఈ ఆసుపత్రిలో ప్రాధాన్యమివ్వాలని ఆయన సూచించారు.

విజయవాడ రోటరీ క్లబ్‌వారు రోగులకు పళ్ళు పంచిపెట్టారు.

డాక్టర్ కె.వి. శర్మ అభినందనాలతో సభ ముగిసింది.

సభకు రెజిస్లేటివ్ కౌన్సిల్ డిప్యూటీ చెయిర్మన్ శ్రీ బి. ఎస్. రాజు, గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ డి. జగన్నాథరెడ్డి, శ్రీ అన్నే సంజీవయ్యచౌదరి, విజయవాడ రోటరీ క్లబ్ అధ్యక్షుడు శ్రీ చింతా సర్వారావు ప్రభృతులు హాజరయినారు.

నేటి ఉదయం కర్నల్ రాజు విజయవాడలోని సౌత్ ఇండియా రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ను తిలకించారు. ఆయనకు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జి. ఎస్ రాజు, డైరెక్టర్ శ్రీ పి. జి షాన్‌బాగ్ స్వాగతం చెప్పి, వివిధభాగాలను చూపించారు.

మంగళగిరి నుంచి మంత్రి గుంటూరు వెళ్ళారు.

## భీమవరం గోసంరక్షణ సమితి

భీమవరం, జులై 3— ఆంధ్రప్రదేశ్ "గోశాల డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పి. వెంకటనర్సయ్య, జూన్ 26 వ తేదీన స్థానిక గోసంరక్షణ సమితికి వచ్చి, అద్భుతమైనవి. పెయ్యలు మొదలగువాటిని తనిఖీ చేసి సమితివారు చేయుచున్న కృషిని ప్రశంసించారు. ప్రారంభంలో సమితి అధ్యక్షులు శ్రీ బొంతా శ్రీరామమూర్తి, కార్యదర్శి శ్రీ ద్రోణంరాజు బుచ్చినారాయణమూర్తి, శ్రీ వెంకటనర్సయ్యగారికి స్వాగతము చెప్పారు. అనంతరం డాక్టరు చల్లారావుగారితో కలిసి శ్రీ వెంకటనర్సయ్యగారు పశుగణాభివృద్ధి కేంద్రమునుకూడ పరిశీలించి వచ్చారు.

## రిక్షా డ్రయివర్ల సమ్మె

భీమవరం, జులై 3 — భీమవరంలో సుమారు 140 మంది రిక్షా డ్రయివర్లు నిన్న సాయంకాలం నుంచి సమ్మె జరుపుతున్నారు. సమ్మె జరుపుతున్నవారు, మండలకొరత వుందని ఆయన అన్నారు. క్షయవ్యాధి నిర్మూలన ఔషధాలను చౌకగా ఉత్పత్తి చేయాలని, అవి అతి పేదవారికికూడా అందుబాటులో వుండేటట్టు చూడాలని ఆయన చెప్పారు.

క్షయవ్యాధి నిర్మూలన మన సభ్యతకు గీటురాయి అని ఆయన అన్నారు.

స్థానిక ప్రముఖులు శ్రీ కాకుమంచి వెంకటసుబ్బయ్య చౌదరిగారు మాట్లాడుతూ, ఇక్కడి క్షయవ్యాధి పీడితులను చూడడానికి వచ్చేవారిబందువుల నిమిత్తం విశ్రాంతి మందిరాన్ని నిర్మించే నిమిత్తం తాను అయిదువేల రూపాయల విరాళ మివ్వదలిచానని. ఈ మందిర నిర్మాణానికి కేంద్రం ఆసుపత్రిలోపల అనుమతించాలనికోరారు. మంగళగిరికి ఎనిమిది మైళ్ళలోపల వుండేవారికి ఈ ఆసుపత్రిలో ప్రాధాన్యమివ్వాలని ఆయన సూచించారు.

విజయవాడ రోటరీ క్లబ్‌వారు రోగులకు పళ్ళు పంచిపెట్టారు.

డాక్టర్ కె.వి. శర్మ అభినందనాలతో సభ ముగిసింది.

సభకు రెజిస్లేటివ్ కౌన్సిల్ డిప్యూటీ చెయిర్మన్ శ్రీ బి. ఎస్. రాజు, గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ డి. జగన్నాథరెడ్డి, శ్రీ అన్నే సంజీవయ్యచౌదరి, విజయవాడ రోటరీ క్లబ్ అధ్యక్షుడు శ్రీ చింతా సర్వారావు ప్రభృతులు హాజరయినారు.

నేటి ఉదయం కర్నల్ రాజు విజయవాడలోని సౌత్ ఇండియా రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ను తిలకించారు. ఆయనకు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జి. ఎస్ రాజు, డైరెక్టర్ శ్రీ పి. జి షాన్‌బాగ్ స్వాగతం చెప్పి, వివిధభాగాలను చూపించారు.

మంగళగిరి నుంచి మంత్రి గుంటూరు వెళ్ళారు.

## విజయనగరంలో స్త్రీల కళాశాల

### డాక్టర్ జ్ఞానానందస్వామిచే ప్రారంభోత్సవం

విజయనగరం, జులై 3— పురాతనమైన మానవజాతి చరిత్రకానికి ఔదార్యం, ధర్మం, ముఖ్యమని, అని రెడూ జీవితపథంలో రాచబాటల వంటివని జూన్ 27 వ తేదీన ఇక్కడ "మహారాజాస్త్రీల కళాశాల"కు ప్రారంభోత్సవంచేస్తూ డాక్టరు జ్ఞానానందస్వామి వివరించారు.

విద్యల నగరమైన విజయనగరంలో ఈ ఏటినుంచి కళాశాల పనిచేస్తుంది. డాక్టర్ జ్ఞానానందస్వామి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, శాస్త్రీయరంగంలో ఈనాటి "ప్రగతి" దృతకేవలం స్వార్థపరంగా, స్వప్రయోజనం ధ్యేయంగావున్న వ్యక్తులు తూతుల మనస్తత్వాలలో కూడి వున్నదని అన్నారు.

మహారాజా అలకనారాయణ ధర్మసంస్థ కార్యదర్శి డాక్టర్ నంజీవరావు శ్రీ జ్ఞానానంద స్వామికి ప్రత్యేక ఆహ్వానికులకు మద్రాసులోని అమెరికా దౌత్యప్రతినిధి శ్రీ ఫ్రాంక్ స్పెన్‌సర్‌కు ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ కూర్మా వేణుగోపాల స్వామికి సుప్రసిద్ధ కళాపోషకులు శ్రీ వి. ఆర్. చిత్రాకు, సబకలెక్టర్ శ్రీ ఎం. వి రత్నంగారలకు స్వాగతంచెప్పి, వారిని వేదికపైకి ఆహ్వానించారు.

అంతకుముందు డాక్టర్ సంజీవరావు సంస్థ తరఫున నివేదికను సమర్పిస్తూ, విజయనగరం రాజావారు తమ పితృపాదులు స్వర్గీయ అలకనారాయణ గజపతి స్మారకార్థ నెలకొల్పిన విద్యా వైజ్ఞానిక ధర్మసంస్థకు 40 లక్షల విలువచేసే భవనాలు, భూములు, తోటలు భూరి విరాళంగా అందజేశారని. వ్యవసాయ కళాశాల, సాంకేతిక విద్యాసంస్థ, లలిత కళల శిక్షణ సంస్థలను కూడా నిర్వహించాలనే సంకల్పం ఈ ధర్మసంస్థకు కలదని తెలియజేశారు.

తరువాత అమెరికన్ దౌత్యప్రతినిధి శ్రీ ఫ్రాంక్ స్పెన్‌సర్ ప్రసంగిస్తూ, తమ దేశంలో కూడా స్త్రీలకు ప్రత్యేక కళాశాలలు, విద్యాసంస్థలు వున్నవని అన్నారు. ఈ సంస్థ నిర్వాహకులకు ధన్యవాదాలను అందజేస్తూ ఈ కళాశాల మహోజ్వల భవిష్యత్తు పొందగలదని శ్రీ స్పెన్‌సర్ తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

తర్వాత శ్రీయుతులు ఎస్. సంజీవరెడ్డి, మాడపాటి హనుమంతరావు, కె. బ్రహ్మానందరెడ్డి, పళ్ళంరాజు, పి. వి. జి. రాజు, డి. ఎస్. రెడ్డి, మొదలగు ప్రముఖులు విద్యావేత్తలు, పంపిన శుభ సందేశములను శ్రీ సంజీవరావు చదివారు.

కళాశాల ప్రధానాచార్యులు శ్రీ వసంతరావు వెంకట్రావు వందన సమర్పణతో కార్యక్రమం సమాప్తమైనది. సంగీత కళాశాల ఆచార్యులు శ్రీ అప్పలాచారి తమ శిష్య బృందంతో ఆంధ్ర గీతాన్ని ఆలపించారు.

ఈ కళాశాలలో 13మంది అధ్యాపకులను నియమించారు. ఈ నెల 16 నుంచి ఈ కళాశాలలో చదువు ప్రారంభంకాగలదని ధర్మసంస్థ ప్రధాన కార్యనిర్వాహకోద్యోగి శ్రీ కె. ఎస్. తిలక్ తెలిపారు.

ఈ సందర్భంలో శ్రీ పైడిరాజుగారి చిత్రకళా ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనకు కూడా జ్ఞానానందస్వామి ప్రారంభోత్సవంచేశారు.

## శ్రీకాకుళం జిల్లాలో కలరా

### 9 మంది మరణం

ఇచ్ఛాపురం,జులై 2-ఇచ్ఛాపురంతాలూకా బొడ్డవుట్లి గ్రామంలో జూన్ 23 వ తేదీ నుంచి కలరా వ్యాధి 12 మందికి సోకగా వారిలో 9 మంది మరణించారు. ఇచ్ఛాపురం రెంజిహౌల్టు ఇన్‌స్పెక్టరు వారి పిల్లంది 24 వ తేదీ నుంచి వ్యాధి నిరోధక చర్యలు తీసుకొంటున్నారు. ఇంతవరకు 1742 మందికి సూది మందు వేశారు.

శ్రీ పి. మన్మథరావు. వారి సిబ్బంది చేస్తున్న అవిరళ సేవకు పలువురు ప్రశంసిస్తున్నారు. ఇప్పుడు వ్యాధి అదుపులోకి వచ్చింది.

## కాకినాడ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి సర్వసభ్య సమావేశం

కాకినాడ, జులై 3— కాకినాడ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి సర్వసభ్య సమావేశం శ్రీ తోట రామస్వామి అధ్యక్షతన జరిగింది. 1961 సంవత్సరం జూన్ 30వ తేదీతో అంతమయిన సంవత్సరపు వార్షిక నివేదికను సమావేశానికి నివేదించారు. 1961 లో ఈ బ్యాంకి రు. 1,65,589-55 నయాపైసలు లాభం సంపాదించింది. 5శాతం డివిడెండు వంతబడింది. బ్యాంకి వాటాధనం రూ. 11,06,700ల నుంచి రు. 12.14,750 లకు పెరిగింది. శ్రీ ఎన్. సత్యన్నాయుడు నివేదికను ప్రవేశపెట్టారు.

బ్యాంకి పాలకవర్గానికి ఎన్నికలు జరిగాయి. ప్రస్తుత అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి తిరిగి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. శ్రీ వర్మత గుర్రాజు ఉపాధ్యక్షులుగా ఎన్నికయినారు. (శ్రీ తోట రామస్వామి బ్యాంకి అధ్యక్షులుగా ఎన్నుకొనబడడం ఇది మూడవసారి వీరు జిల్లా పరిషత్తు అధ్యక్షులుకూడా.

## భూమిశిస్తు హెచ్చింపు బిల్లు

### ఉపసంహరించాలని నర్సాపురం తాలూకా రైతుల సభ బిజ్ఞప్తి

పాలకొల్లు, జులై 3— నర్సాపురం తాలూకాలోని పెద్దమంది రైతుల ఈమధ్య అడ్డేపల్లివారి సత్రంలో వారి సమితి అధ్యక్షులు శ్రీ అల్లూరి తిరుపతిరాజు అధ్యక్షతన సమావేశమై భూమిశిస్తు పెంపుకై తమ తీవ్ర అసమ్మతిని తెలియజేశారు.

"ఏదానికి రైతే పెన్నెముక, ఈ రైతు చెల్లించే పన్నే ప్రభుత్వాదాయానికి ముఖ్యధారం ఇప్పటికే రైతు ఎకరానకు యిరవై రూపాయలు చెల్లిస్తూ ఆర్థికవ్యవసాయం పెట్టుబడులు పెరిగి, హోయలేని స్థితిలో వుండగా, ప్రభుత్వం ఒకేసారి రెట్టింపు పన్ను వేయబూనుట సాహసమైన విషయం. ప్రభుత్వం వెంటనే ఈ బిల్లు ఉపసంహరించవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

ప్రభుత్వం ఈ బిల్లుపై ప్రజాభిప్రాయాన్ని త్రోసిపుచ్చన యెడల, రైతులందరూ గాంధేయ అహింసా సిద్ధాంతరీత్యా ప్రతిఘటించాలని వేరొక తీర్మానం చేశారు

## తిరుపూరు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి

గంపలగూడెం, జులై 3—కృష్ణా జిల్లా తిరువూరు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ మహాజన సభ గంపలగూడెం గ్రామంలో జూన్ 29 వ తేదీన సమావేశమై ఈ క్రింది నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు దేవభక్తుని సీతారామయ్య (కొణిజర్ల). ఇనుగంటి గోపాలరావు (పెద కొమిర). చాదుగుండ్ల వెంకటేశ్వరరావు (గంపలగూడెం). అల్లు ముత్తారెడ్డి (అనుముల్లంక). గద్దె గోపాలకృష్ణయ్య (కొమ్మిరెడ్డిపల్లి). మైలవరపు వెంకట్రామయ్య. (పెనుగొలను). మందడపు సత్యనారాయణ (ఆర్లపాడు).

నెల్లూరు, జులై 3—గతనెల 28 వ తేదీ రాత్రి వత్తేబాన్‌పేటలో శ్రీ నూర్దు వెంకటసుబ్బారెడ్డిగారి ఇంటిలో దొంగలుపడి దాదాపు ఇరవైనాలుగువేల రూపాయల విలువగల దుస్తులు, నగలు దొంగిలించారు. ఒక టవ నెంబరు పోలీసు స్టేషన్‌వారు దర్యాప్తు జరుపుతున్నారు.

## భూమిశిస్తు హెచ్చింపు ప్రతిపాదన

### తాడేపల్లిగూడెం తాలూకా కాంగ్రెస్ కమిటి విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, జులై 3 — తాడేపల్లిగూడెం తాలూకా కాంగ్రెస్ కమిటీ సమావేశమై సర్ చార్జితో కలిసి ప్రస్తుతం వున్న పన్నులే భారంగా వున్నందువల్ల భూమిశిస్తు హెచ్చింపు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఎర్రకాలువ ప్రాజెక్టు నిర్మాణ తర్వాతనే చేయాలని కోరుతూ ఈ కమిటీ మరొక తీర్మానం చేసింది.

అంతకు ముందు డాక్టర్ బి. సి. రాయ్, శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ ల మృతికి సంతాపం ప్రకటిస్తూ ఒక తీర్మానం ఆమోదించారు.

ఈ సభకు శ్రీ వి.దనిరెడ్డి అధ్యక్షత వహించారు. గణపవరం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. వెంకట్రామయ్య ప్రభృతులు ఈ సభలో మాట్లాడారు. శ్రీ యం. రామచంద్రరావు వందన సమర్పణ చేశారు.

## స్వతంత్రపార్టీ నాయకుని విమర్శ

నెల్లూరు, జులై 3 — ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన భూమిశిస్తు పెంపుదల బిల్లు దారుణమైనదని ఆంధ్ర ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ బి. రామచంద్రారెడ్డి గతవారం పత్రికా విలేకరుల సమావేశంలో తీవ్రంగా విమర్శించారు.

భూమిశిస్తు 28 రూపాయలకు పెంచితే, దానితో పాటు నీటిపన్నులు కూడా పెరుగుతాయని. దానితో రైతు ఎకరానకు 42 రూపాయల వరకు శిస్తు చెల్లించవలసి వస్తుంది. దానితో రైతు జీవనం దుర్భరం కాగలదని శ్రీ రెడ్డి అన్నారు.

పరోక్ష పన్నులతో పాటు ఈ శిస్తు పెరుగుదల చెల్లించడం మధ్య తరగతి, పేద రైతులకు అనివార్యం వంటిదని ఆయన అన్నారు.

కేరళ ప్రజారోగ్య శాఖామంత్రి శ్రీ వి. కె. వేలప్పన్ జులై రెండవ తేదీన ఒక సభలో మాట్లాడుతూ, ఆసుపత్రి సౌకర్యాలను హెచ్చించడంతో ప్రజారోగ్య పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదని చెప్పినట్టు ఎర్నాకుళం వార్త.

## ఆకాశవాణి

### గురువారం, జులై 5

(శక 1884 ఆషాఢ 14)

### విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని ; అన్నమాచార్య కీర్తనలు : ఎమ్. అన్నపూర్ణ ; వి. సరస్వతి ; లక్ష్మి ; రత్నం 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-30 ఆలేలేలి వెంకయ్య : నాదస్వర

## కర్నూలు నీటి సరఫరా స్కీము

### అసెంబ్లీలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, జులై 3—

శ్రీ హెచ్. శీతారామరెడ్డి అడిగిన ప్రశ్నకు మునిసిపాలిటీ మంత్రి శ్రీ ఆలంపాటి వెంకట్రామయ్య సమాధానమిస్తూ. 1959 ఆగస్టులో మంజూరయిన కర్నూలు నీటి సరఫరా స్కీము వచ్చేఏడాది మార్చి నెలాఖరు నాటికి పూర్తి కాగలదని చెప్పారు. శ్రీ [illegible] అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, హార్స్‌లీ హిల్‌స్టేషన్ విషయంలో మంజూరు చేసిన పథకం ఇంతవరకు ప్రారంభించబడలేదని చెప్పారు. అయితే 3.39 లక్షల రూపాయల ఖర్చులో నీటిసరఫరా స్కీము పూర్తిఅయినదని, 4.64 లక్షలు ఖర్చుకాగల ద్వితీయ దశ డిసెంబరు నెలాఖరుకు పూర్తి అవుతుందని ఆయన అన్నారు.

శ్రీ ఏ. రాజగోపాలనాయుడు అడిగిన ప్రశ్నకు ఆరోగ్య శాఖమంత్రి సమాధానమిస్తూ, తూర్పుగోదావరిజిల్లాలోని మండపేటలోను, విజయవాడ జిల్లాలోని కామారెడ్డిలోను బోరుకాలు నివారణ కేంద్రాలు పని చేస్తున్నట్లు తెలియజేశారు.

శ్రీ కె. గురుస్వామి ప్రశ్నకు ఆరోగ్య మంత్రి సమాధానమిస్తూ, నెల్లూరుజిల్లా కనిగిరి తాలూకాలోని వాగిరెడ్డిపల్లి అనుపత్రికి ఎం. బి. బి. ఎస్. డాక్టరును నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలియజేశారు.

శ్రీ కె. రాజమల్లు అడిగిన ప్రశ్నకు పరిశ్రమలుమంత్రి జవాబిస్తూ, కృష్ణాజిల్లాలోని గుండ్రాయి గనులనుంచి 22,364 టన్నుల కాకిరాయి ప్రభుత్వ వాణిజ్య సంస్థద్వారా సంగ్రహత ఆయినదని చెప్పారు.

నూజివీడు తాలూకాలోని బొగ్గుగనుల గురించి నింగరేణి కాలరీస్‌వారు ఇంతవరకు ఏ నివేదికను పంపించలేదని ఆయన తెలియజేశారు.

### నల్లులపై ఛలోక్తులు

శ్రీ రాజగోపాలనాయుడు అడిగిన ఒక ప్రశ్నవల్ల నల్లులు నేడు అసెంబ్లీలో చర్చనీయాంశమై, నవ్వుకు కారణమయ్యాయి. డి.డి.టి. వల్లదానికి, నల్లులు ఎక్కువ కావడానికి ప్రత్యక్ష సంబంధంలేదని ఆరోగ్య మంత్రి శ్రీ శివరామప్రసాద్ ఒక ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు.

నల్లులు పెరగడానికి కారణం, డి.డి.టి వల్లడంవల్ల నల్లులను ఆహారంగా తినే కీటకాలు నశించడం అయివుండవచ్చునని అన్నారు.

డి. డి. టిని తక్కువ్వడోసులలో చల్లడం వల్ల అది నల్లులకు సంజీవిగా తయారైందని శ్రీ వావిలాల వ్యాఖ్యానించగా, డి. డి. టి.ని పోమల బోగొట్టడానికి జల్లుతాడుగాని నల్లులకు కాదని ఇవాలు చెప్పారు.

శయ్యాగారాలను పరిశుభ్రంగా వుంచితే నల్లులు వుండవని ఆరోగ్యమంత్రి అన్నారు.

డి. డి. టి. తోపాటు ఫ్లిట్ కూడా చల్లాలని, ఇటీవల శాసన సభ్యుల పాత హాస్టల్స్‌లో ఈ చర్య తీసుకోవాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం సూచించారు.

నలులు శ్రీ వావిలాల వంటి సన్నని మనుషులు తోలికి పోకుండా, స్థూలకాయులైన పాడి జడుపుతాయా అని శ్రీ తెన్నేటి ఛలోక్తిగా ప్రశ్నించగా, తన వ్యక్తిగత అనుభవం అలా లేదని ఆరోగ్యమంత్రి బదులు చెప్పారు.

నల్లుల బాధను పోగొట్టడానికి మార్గంతరం లేదు అని శ్రీ లచ్చన్న ప్రశ్నించగా, నల్లులు పెరగడానికి వాటి ప్రభుత్వంపై ఆధారపడినట్లు వాటిని తరిమివేయడం ఉత్తమమైనదిగా ఆరోగ్యమంత్రి ఛలోక్తిగా అన్నారు.

## గుజరాత్‌లో 382 లక్షల మేరకు అదనపు పన్నులు

### విధాన సభలో ముఖ్యమంత్రి డాక్టర్ మెహతా ప్రకటన

అహమ్మదాబాద్, జులై 3—గుజరాత్ ముఖ్యమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా నిన్న విధాన సభలో సప్లిమెంటరీ బడ్జెట్టు ను ప్రతిపాదిస్తూ, పూర్తి సంవత్సరంలో 3.82 కోట్ల రూపాయల షేరుకు ఆదాయాన్ని సమకూర్చగల అదనపు పన్నుల ప్రతిపాదనలను ప్రకటించారు.

ఈ ప్రతిపాదనల ఫలితంగా 1962-63వ సంవత్సరానికి 2 23 కోట్ల రూపాయల ఆదాయం లభిస్తుందని అంచనా వేసినట్టు ఆయన తెలియజేశారు

1962-63 సంవత్సరానికి రెవిన్యూ ఖాతాలో మొత్తం 69.40 కోట్ల రూపాయల ఆదాయం రాగా, మొత్తం 72.14 కోట్ల రూపాయల సొమ్ము ఖర్చు అవుతుందని అంచనా వేశారని, అంటే 2.74 కోట్ల రూపాయల మేరకు రెవిన్యూలోటు నుంటుందని, ఈ లోటును బర్తీ చేయడానికి కొత్తపన్నుల ప్రతిపాదనలు ఉద్దేశింపబడినవని ముఖ్యమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా ప్రకటించారు.

ఈ కొత్త పన్నుల ప్రతిపాదనల ప్రకారం భూమి శిస్తుతో పాటు వ్యాపారపు వంటలపై పన్ను విధించడానికి అవకాశం కలుగుతున్నది.

స్టాంపు డ్యూటీని పెంచాలని కూడా మరొక ప్రతిపాదన సూచిస్తున్నది. కొన్ని రకాల విద్యుచ్ఛక్తి వినియోగంపై సుంకం రేటును హెచ్చింపాలని కూడా ప్రతిపాదించారు.

# బ్లాకుల అభివృద్ధికి పథకాల నిర్ణయం

## వెంటనే జరగాలని ప్లానింగ్‌మంత్రి సూచన

### "స్వయంకృషి"పైనే ఎక్కువ ఆధారపడి, పురోభివృద్ధి సాధించాలని డాక్టర్ చెన్నారెడ్డి హెచ్చరిక

హైదరాబాద్, జులై 2—

రాష్ట్రంలోని బ్లాకుల అభివృద్ధి పథకాల నిమిత్తం వచ్చే ఐదేళ్ళ వరకు ప్రభుత్వం పన్నెండు లక్షల రూపాయల చొప్పున మంజూరు చేయగలదన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, బ్లాకులకు చెందినఅభివృద్ధి పథకాలను వెంటనే తయారుచేయాలని రాష్ట్ర ప్లానింగు శాఖ మంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి మొన్న ఇక్కడ మాట్లాడుతూ హెచ్చరించారు.

హనసపర్తి పంచాయతీ సమితికి డాక్టర్ చెన్నారెడ్డి మొన్న ఒకటవ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

ఆయన ఈ సందర్భంలో మాట్లాడుతూ, మన అవసరాలతో ఈ మొత్తాన్ని పోల్చినట్లయితే సరిపోవక పోవచ్చునని, కాని "స్వయం కృషి" లక్ష్యంతో ప్రతివారు శ్రమదానం, సంవత్తి దానం వంటి సహాయాలతో పాటు, ప్రభుత్వం అందజేసిన డబ్బును సద్వినియోగపరచినట్లయితే అనుకున్న ఫలితాలను తప్పక సాధించగలమని చెప్పారు.

ప్రజల హక్కులు, ధర్మాలు పరస్పరం బోధించబడి వుంటాయని, ప్రజాస్వామ్య వ్యవస్థలో పరిపాలన సక్రమంగా వుండడానికి ప్రతిపక్షపు విమర్శలుఅవసరమేనని అయితే, ఆ విమర్శలు నిర్మాణాత్మకమైనవిగా వుండాలని మంత్రి వాక్రుచ్చారు.

ప్రభుత్వం చేపట్టి అమలు జరుపుతున్న వివిధ అభివృద్ధి ప్రణాళికలను ఆయన ప్రస్తావించి, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఏటా వదికోట్ల రూపాయలు వ్యయమవుతున్నదని చెప్పారు.

వరంగల్లు వైద్యకళాశాలకు 130 ఎకరాల స్థలం సేకరించబడిందని, ఇంకను నలభైలక్షల రూపాయలను దానిపై ఖర్చుపెట్టవలసి వున్నదని, వరంగల్లు ఎం.బి.ఎం. అనుపత్రికి ఇదివరకే ఏభైలక్షలు ఖర్చు చేయగా, అనుపత్రి విస్తరణకు మరి ఏభయి లక్షల రూపాయలు వినియోగించవలసి వున్నదని మంత్రి తెలియజేశారు.

తెలంగాణ వెనుకబడిన ప్రాంతమని ప్రభుత్వం గుర్తించడం చేతనే ఇక్కడ అభివృద్ధి పథకాలను అమలు జరిపే నిమిత్తం తెలంగాణ ప్రాంతీయ నిధినుంచి నాలుగుకోట్ల రూపాయలను సేకరించి ఖర్చుచేయడానికి సంకల్పించామని ఆయనన్నారు.

అంతకుముందు పంచాయతీ సమితి ప్రారంభోత్సవం సదర్భంలో ఏర్పాటుచేసిన ప్రదర్శనాన్ని మంత్రి తిలకించారు.

ప్రారంభోత్సవ సమావేశానికి శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షత వహించారు.

### నరసంపేట పంచాయతీ సమితి ప్రారంభోత్సవం

నరసంపేట పంచాయతీ సమితికి రాష్ట్ర ప్లానింగుశాఖమంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి మొన్న ఒకటవ తేదీ ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

ఆయన ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, బహుళార్థ సాధక దళలో నరసంపేట అభివృద్ధికి 26 లక్షల రూపాయలు వ్యయమైనదని, ఇప్పుడు ఎన్నికయిన అధ్యక్షుడు, ఇతర సర్‌పంచ్‌లతో పంచాయతీ సమితిగా మారినదని చెప్పారు.

వివిధ సమస్యలను తక్కువ ఆవగాహన చేసుకొనడం అలవరచుకొనాలని, చెబుతూ, ప్రభుత్వ పన్నుల విధానాలను గురించి కేవలం గగ్గోలు పెట్టడం సముచితం కాదని, దానికంటె ఉత్తమ పద్ధతిని సూచించడం యుక్తమని ఆయన చెప్పారు.

ప్రణాళిక పథకాలను అమలు జరపడానికి పన్నులు విధించడం తప్పనిసరి అని ఆయన అన్నారు.

అంతకుముందు మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని గొప్ప ఉరేగింపుతో సభాస్థలి వద్దకు కొనిపోయారు.

ఈ సమావేశానికి శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఎమ్. కృష్ణ (ఎమ్. ఎల్. ఎ.), వెంకటేశ్వరరావు (ఎమ్. ఎల్. ఎ.), ఇ. లక్ష్మారెడ్డి (ఎమ్. ఎల్. సి.), జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ కుమారయ్య ప్రభృతులు సమావేశంలో ప్రసంగించారు.

## మైసూర్–బొంబాయి సరిహద్దు వివాదం

### శ్రీ నిజలింగప్ప ప్రకటన

బెంగుళూరు, జులై 3—మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న సాయంకాలం పత్రికా విలేకరులతో, మైసూరు–మహారాష్ట్ర సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి నిర్దిష్టమైన సూత్రాన్ని రూపొందించలేదని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి తనకు తెలియజేశారని అన్నారు.

ఈ సమస్యకు వీలైనంత త్వరలో పరిష్కార మార్గాన్ని కనుగొనాలని శ్రీ శాస్త్రి చెప్పారని అందుకు ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరగాలని ఆయన సూచించారని శ్రీ నిజలింగప్ప తెలిపారు.

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో జులై రెండవ తేదీన 1962 - 63 బడ్జెట్టుపై ఆరు రోజుల సాధారణ చర్చ ప్రారంభమైంది.

## "ఆంధ్రజ్యోతి"కి శుభాకాంక్షలు

"ఆంధ్రజ్యోతి" ద్వితీయ జన్మదినోత్సవ సందర్భంలో ఈ కింది పాఠకమహాశయులు తమ శుభాకాంక్షలను తెలియజేశారు. వీ రందరికి కృతజ్ఞతాపూర్వక వందనాలు—ఎడిటర్, "ఆంధ్రజ్యోతి".

డి. సూర్యనారాయణ, (ఎం ఎల్. ఎ.) విజయనగరం.

శ్రీరామ్ వీరబ్రహ్మకవి, బందరు.

వంగా వెంకటరావు బిక్కవోలు, తూర్పుగోదావరిజిల్లా.

విమ్మల శివానందం, వీరవాసరం.

రామావరు శ్రీశైలం, బాపట్ల.

మందరపు కాసులు, విజయవాడ.

బి. ఎన్. గుప్తా, మహబూబాబాద్.

దీగూరి జనార్దనరావు. మోరి, మచ్చెట్టి అప్పారావు, ఆరికతోట, శ్రీకాకుళం జిల్లా.

వందనపు లక్ష్మణరావు, జంగారెడ్డిగూడెం.

కర్పూరం కృష్ణమూర్తి, జంగారెడ్డిగూడెం.

సి. ఎస్. ఆర్. ఎన్. రామానుజరావు, విజయనగరం.

ఎం. రామస్వామి, నిజామాబాద్.

మండవ శ్రీహరి రంగారావు, పెడన, కృష్ణాజిల్లా.

# రాష్ట్రంలో కమతాల శాసనం అమలు

## ఇంతవరకుఎవ్వరినుంచి మిగులుభూమిని స్వాధీనం చేసికొనలేదని మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 3—

1960 వ్యవసాయపు కమతాల గరిష్ఠ పరిమితి చట్టాన్ని అనుసరించి ఆంధ్రప్రదేశ్‌లో ఇంతవరకు మిగులు భూములను స్వాధీన పరచుకొనడం కాని, పంచిపెట్టడం కాని జరగలేదని రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ ఆ చట్టాన్ని అనుసరించి

మిగులు భూములను అంచనా వేయడానికి ప్రభుత్వం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసిందని చెప్పారు.

తమకు ఎంత భూమి వుందో తెలియజేయాలని భూస్వాములను కోరడం జరిగిందని, ఆ విధంగా తెలియజేయని వారి విషయంలో నోటీసులను ఇవ్వడం జరిగిందని ఆయన వివరించారు.

పై వారినుంచి సమాధానాలు వచ్చిన తరువాత మిగులుభూమి ఎంతవుందో నిర్ణయించడం జరుగుతుందని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

మరొక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, రాష్ట్రంలో భూదానోద్యమం క్రింద దానం చేసిన భూముల విషయంలో ప్రభుత్వం ఒకశాసనాన్ని రూపొందించాలని కోరుతున్నట్టు వెల్లడించారు.

## లెక్కల పరీక్షలో ప్రశ్నలకు మద్రాసు ఎం.ఎల్.సి. ఆక్షేపణ

మద్రాసు, జులై 3— మద్రాసు రాష్ట్రములో ఇటీవలజరిగిన పరీక్షలలో గణితంలో యివ్వబడిన కొన్ని ప్రశ్నలు విద్యార్థులను సంపు వ్యతిరేకులుగా తయారు చేయడానికి తోడ్పడేవిధంగా వున్నవని నిన్న శాసనమండలి సమావేశంలో ఒక సభ్యుడు ఫిర్యాదు చేశారు.

## నాగపూరులో వైమానికసంస్థ సిబ్బంది

### జీతాలు తీసుకొనడానికి నిరాకృతి

నాగపూర్, జులై 3— తమ ముఖ్యమయిన కోర్కెలను యజమానులు ఆమోదించనందుకు నిరసనగా నాగపూర్‌లో ఇండియన్ ఎయిర్ లైన్సు సంస్థకు చెందిన వందమంది ఉద్యోగులు నిన్న తమ జూన్ నెల జీతాలను తీసికొనడానికి నిరాకరించారు.

రాత్రులందు పనిచేసే సిబ్బందికి ఇతర కేంద్రాలలో మంజూరు చేసి నవరించిన 'షిఫ్ట్' అలవెన్సులు నాగపూర్ కేంద్రంలోని సిబ్బందికి అమలు జరపకపోవడంవల్ల వారు తమజీతాలను తీసికొనకపోవడానికిగల ముఖ్య కారణమని తెలుస్తున్నది.

శీతాలం, వర్షాకాలంలో అదనపు వేళలలో పనిచేసే అన్ని కేంద్రాలలోని సిబ్బందికి అందరికి ఒకే విధంగాను 'ఓవర్‌టైమ్' అలవెన్సులు మంజూరు చేయాలని కూడా ఈ వుద్యోగులు కోరుతున్నారు.

మదురైలో అన్ని హంగులు గల యూనివర్సిటీని స్థాపించడానికి మద్రాసు ప్రభుత్వం తగు చర్యలను తీసికొంటున్నదని ఆర్థిక మంత్రి శ్రీ భక్తవత్సలం జులై రెండవ తేదీన అసెంబ్లీలో చెప్పినట్టు మద్రాసు వార్త.

## కొల్హాపూర్ సంస్థానం వారసత్వం సమస్య

### దిలీప్‌సింగ్ దత్తతకు నిరసనగా హర్తాళ్

కొల్హాపూర్, జులై 3— కొల్హాపూర్ మహారాజు షాహాజీ నాగపూరుకు చెందిన దిలీప్‌సింగ్‌ను దత్తు చేసుకొన్నందుకు నిరసనగా నేడుదయం నగరంలోని దుకాణాలు, కూరగాయల మార్కెట్లు మూసివేసి పూర్తి హర్తాళ్ జరిపారు.

ఈ హర్తాళ్‌కు "పద్మరాజే సహాయ సంఘం" ఆధ్వర్యం వహించింది.

రాజకుమారి పద్మరాజే కుమారుని మాత్రమే కొల్హాపూర్ మహారాజు దత్తు చేసుకొనాలని, అతడే సంస్థానానికి, వారసుడు కావాలని పద్మరాజే సహాయ సంఘం కోరుతున్నది.

నగరంలోని సినిమా హాలులు, స్థానిక వార్తా పత్రికా కార్యాలయాలను కూడా మూసివేశారు.

హర్తాళ్ సందర్భంలో ఇప్పటి వరకు 82 మందిని పోలీసులు తమ స్వాధీనం లోకి తీసుకున్నారు. 144 సెక్షన్ జారీ చేశారు. జులై ఎనిమిదవ తేదీవరకు సభలు, ఊరేగింపులను రద్దు చేశారు.

అనేక ఇళ్ళపైన, దుకాణాల పైన నల్ల జెండాలను ఎగురవేశారు.

## "బూర్గులని వేదికలో నాకు వ్యతిరేకంగా ఏమీ లేదు"

### మధ్యప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేశ్ లెహరా ప్రకటన

భోపాల్, జులై 2—మధ్యప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మూల్చంద్ దేశ్ లెహరా నేడిక్కడ మాట్లాడుతూ రాష్ట్రంలో కిందటి జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు కొన్ని స్థానాలను కోల్పోవడం గురించి దర్యాప్తు జరపిన డాక్టర్ రామకృష్ణరావు సమర్పించిన నివేదికలో తనకు వ్యతిరేకంగా ఏమీవ్రాయబడలేదని చెప్పారు.

శ్రీ దేశ్‌లెహరా ఢిల్లీనుంచి తిరిగివచ్చిన తర్వాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు తన పదవినుంచి తప్పుకొననిదే రాష్ట్ర కాంగ్రెసులో సామరస్య సాధన సాధ్యంకాదని కొందరు కాంగ్రెసు వాదులు అభిప్రాయాన్ని వ్యక్తపరచారని డాక్టర్ రావు తన నివేదికలో పేర్కొన్నారని, ఈ విషయాన్ని పురస్కరించుకొని పార్టీ శ్రేయస్సు దృష్ట్యా తాను స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకొనాలని డాక్టర్ రావు తన నివేదికలో సూచించారని చెప్పారు.

కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఏర్పాటు చేసిన ఏడుగురు సభ్యుల కమిటీ సమావేశంలో తన రాజీనామా ప్రతిపాదన ఏమీ చర్చకు రాలేదని ఆయన అన్నారు.

ఈ కమిటీనుంచి పిలుపు రాగా శ్రీ దేశ్ లెహరా కిందటి గురువారంనాడు ఢిల్లీ వెళ్ళారు.

డాక్టర్ రావు నివేదికను పరిశీలించడానికి ఏడుగురు సభ్యుల కమిటీ కిందటివారం అఖరున సమావేశమైంది.

తాను ఢిల్లీలో వున్నప్పుడు ప్రధాని నెహ్రూ, హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి శ్రీమతి ఇందిరాగాంధీ, కాంగ్రెసు కార్యదర్శులతో చర్చలు జరిపినట్టు శ్రీ దేశ్ లెహరా తెలియజేశారు.

ప్రధాని నెహ్రూతో తాను జరిపిన చర్చలు చాలా సంతృప్తికరంగా వున్నవని ఆయన అన్నారు.

రాష్ట్ర కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ నాయకత్వాన్ని డాక్టర్ కట్జూ తిరిగి స్వీకరించనున్నారా అని ప్రశ్నించగా, పార్టీ ఆమోదం లేకుండా ఆయనను నాయకుడుగా చేయాలని కాంగ్రెసు అధిష్ఠానవర్గం భావించడం లేదని శ్రీ దేశ్ లెహరా బదులు చెప్పారు.

నాగపూరు యూనివర్సిటీవారు కిందటి సంవత్సరం నిర్వహించిన బి. ఎస్‌సి. (పార్టు 1) తదితర పరీక్షలలో ఉత్తీర్ణుల సంఖ్య తక్కువగా వుండడానికి గలకారణాలగురించి దర్యాప్తుజరిపి, ఉత్తీర్ణులశాతాన్ని పెంచడానికి తీసికొనదగు చర్యలను సూచించేనిమిత్తం యూనివర్సిటీ అకడమిక్ కౌన్సిల్‌చే ఒక కమిటీ నియమించబడినట్టు నాగపూర్‌వార్త.

# "మనలను వదిలి వెళ్లిన ఇద్దరు మహామహులు"

## డాక్టర్ రాయ్, రాజర్షి టాండన్‌ల నిర్యాణానికి సంతాపం

## తెలియజేస్తూ వివిధ శాసనసభలలో ప్రసంగాలు, తీర్మానాలు

న్యూఢిల్లీ, జులై 3—

ప్రముఖ కాంగ్రెస్ నాయకులయిన డాక్టర్ బి. సి. రాయ్, శ్రీ పురుషోత్తమదాస్ టాండన్‌ల మృతికి మైసూరు, మద్రాసు, మహారాష్ట్ర, గుజరాత్, కాశ్మీర్ అసెంబ్లీలు నిన్న తమ గాఢ సంతాపాన్ని ప్రకటించాయి.

డాక్టర్ రాయ్, శ్రీటాండన్‌ల నిర్యాణానికి మైసూరు అసెంబ్లీ నిన్న తన సంతాపాన్ని తెలియజేస్తూ రెండు నిమిషాల నేపు మౌనాన్ని పాటించి ఆ తర్వాత వాయిదా పడింది. స్పీకర్ మృతుల గుణగణాలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

మహారాష్ట్ర అసెంబ్లీ కూడా ప్రశ్నోత్తరాల సమయం తరువాత భారత నాయకుల పట్ల గౌరవసూచకంగా సమావేశాన్ని వాయిదా వేసింది. అంతకుముందు సభ్యులు రెండు నిముషాలు మౌనం వహించారు.

శ్రీ టాండన్, డాక్టర్ రాయ్‌లకు జోహార్లు అర్పిస్తూ గుజరాత్ విధాన సభ నిన్న తీర్మానించింది.

విధాన సభ నాయకుడు శ్రీ జీవరాజ్ మెహతా తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, శ్రీ రాయ్ మృతివల్ల పశ్చిమ బెంగాల్‌కేకాక దేశానికే తీరని లోటని చెప్పారు. తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత సభ వాయిదాపడింది.

మద్రాసు అసెంబ్లీ డాక్టర్ రాయ్, శ్రీ టాండన్‌ల మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానం చేసింది.

కాశ్మీర్‌లోని ఉభయ సభలు నిన్న ఇద్దరు భారత నాయకుల మృతికి సంతాపాన్ని తెలియజేసే తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత వాయిదాపడినవి.

సభ్యులు రెండు నిముషాలు మౌనాన్ని పాటించిన తర్వాత విద్యామంత్రి శ్రీ సాదిక్ మాట్లాడుతూ నవబెంగాల్ నిర్మాత శ్రీ రాయ్ అని అన్నారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను కోర్టులను, విద్యా సంస్థలను నిన్న మూసివేశారు.

### ఢిల్లీపౌరుల శ్రద్ధాంజలి

ఢిల్లీ కార్పొరేషన్ దర్బార్ హాలులో నిన్న జరిగిన బహిరంగసభలో ఢిల్లీపౌరులు డాక్టర్ రాయ్, శ్రీ టాండన్‌లకు శ్రద్ధాంజలిని అర్పించారు.

ఉపన్యాసకులలో ఒకరైన ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ, డాక్టర్ రాయ్, శ్రీ టాండన్‌ల ఆకాల మరణంవల్ల దేశానికి తీరనిలోటు ఏర్పడినదని అన్నారు.

సభవారు ఒక తీర్మానాన్ని చేస్తూ రాష్ట్ర విభజన తర్వాత ఉత్పన్నమయిన సమస్యలను పరిష్కరించడంలో డాక్టర్ రాయ్ చూపిన ప్రతిభ ప్రశంసనీయమయినదని, శ్రీ టాండన్ భారతీయ సంస్కృతికి చిహ్నమని పేర్కొన్నారు.

శ్రీ టాండన్ హిందీ భాషాభివృద్ధికేగాక, హిందూ-ముస్లిం సమైక్యతకుకూడా పాటుపడినారని ఆ తీర్మానంలో వివరించారు.

ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ శ్రీ టాండన్ అభిప్రాయాలతో తాను తరచుగా ఏకీభవించనప్పటికీ, ఆయనను చాలా గౌరవిస్తానని, ఆయన చెలిబుచ్చిన అభిప్రాయాలకు కాంగ్రెస్ కమిటీ ఉన్నత స్థానమిచ్చేదని అన్నారు.

డాక్టర్‌రాయ్ వయస్సుకు పెద్దవారయినప్పటికి ఆలోచనలలోను, ఆశయాలలోను యువకులేనని ఆయన ఎల్లప్పుడు భవిష్యత్తును గురించి ఆలోచించేవారని ఆయన చెప్పారు.

డాక్టర్ రాయ్, శ్రీ టాండన్‌లు పూర్ణ జీవితాన్ని గడిపినప్పటికి వారి సేవలు దేశానికి ఇంకా అవసరమని వారు భయులు దేశసమైక్యానికి పాటుబడిన మహాపురుషులని ఆయన ఉద్ఘాటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ, దేశాభ్యుదయానికి పాటుబడిన ఇద్దరు ప్రముఖ కాంగ్రెసువాదులను కోల్పోయామని, డాక్టర్ రాయ్ ఆధునిక బెంగాల్ నిర్మాతని అన్నారు.

కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీమతి ఇందిరాగాంధీ కూడా సభలో పాల్గొన్నారు.

### పంజాబ్ పి.సి.సి. సంతాపం

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్, కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు, శ్రీ పురుషోత్తమదాసు టాండన్‌ల మృతికి సంతాపసూచకంగా పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యాలయాలన్ని నిన్న మూసివేశారు.

పంజాబ్ పి. సి. సి. అధ్యక్షుడు సర్దార్ దర్బారాసింగ్, మరి ఇద్దరు కార్యదర్శులు సంతాప సందేశాన్ని పంపిస్తూ శ్రీ రాయ్, శ్రీ టాండన్‌ల దేశ సేవ చిరస్మరణీయమని అన్నారు.

ప్రముఖ శాస్త్రజ్ఞుడు డాక్టర్ పి. పి. రామస్వామి అయ్యర్ డాక్టర్ రాయ్ మృతికి తన సంతాపాన్ని తెలియజేస్తూ వైద్య, రాజకీయ రంగంలో ఆయన మకుటాయమానంగా వున్నారని అన్నారు.

### కొలంబోలో

డాక్టర్ రాయ్, శ్రీ పురుషోత్తమదాస్ టాండన్‌ల నిర్యాణానికి సంతాప సూచకంగా కొలంబోలోని భారత దౌత్య ప్రతినిధి కార్యాలయంపై జాతీయ పతాకాన్ని నిన్న సగం వరకు దించివేశారు. ఆ తర్వాత దౌత్య కార్యాలయ సిబ్బంది సమావేశమై భారత నాయకులకు జోహార్లు అర్పించారు.

### మైసూరు గవర్నర్ జోహార్లు

మైసూరు గవర్నర్ శ్రీ జయచామరాజ వడయార్ డాక్టర్ బి. సి. రాయ్ అస్తమయానికి తన సంతాపాని ప్రకటిస్తూ ఇండియా ఒక గొప్ప నాయకుని, దేశభక్తుని, పరిపాలనాదక్షుని కోల్పోయినదని అన్నారు.

శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ ప్రముఖ స్వాతంత్ర్య యోధుడని, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడుగా పనిచేసి కాంగ్రెస్ సంస్థ నాయకత్వానికి ఉన్నతమయిన ప్రతిష్ఠతిని కల్పించారని ఆయన చెప్పారు.

కేంద్ర హోంశాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ ఒక ప్రకటన చేస్తూ శ్రీ బి. సి. రాయ్, శ్రీ టాండన్‌ల ఆకస్మిక మరణం వల్ల ఏర్పడిన ఖాళీని అధ్యక్షతనభావిలో పూరించడం కష్టమని అన్నారు.

### చిత్తరంజన్ గ్రౌండ్సులో రాయ్ చితాభస్మం

శ్రీ బి. సి. రాయ్ చితాభస్మాన్ని రాగి భరిణెలోవుంచి చిత్తరంజన్ గ్రౌండ్స్‌లో ఆయన స్మృతి చిహ్నంగా నిర్మించే కట్టడంలో భద్రపరచుతారని తెలియవచ్చింది.

### పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీకి కొత్త నాయకుని ఎన్నిక

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కొత్తనాయకుని ఎన్నిక జరిగే వరకు ప్రస్తుత మంత్రివర్గంలో మార్పులేవీ వుండబోవని తెలుస్తున్నది.

జులై రెండవ తేదీ నాడు రాష్ట్ర శాసనసభ, శాసన మండలులు సమావేశమయ్యే ముందు కొత్త మంత్రివర్గం ఏర్పడవచ్చునని భావిస్తున్నారు.

కొత్తనాయకుని ఎన్నిక గురించి కాబినెట్ మంత్రి నొకరిని ప్రశ్నించగా ఇదివరలో లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నికకు పోటీ జరుగలేదని, ఈసారి కూడా అలాగే ఏకగ్రీవంగా ఎన్నిక జరుగగలదని తాము భావిస్తున్నామని, అలా జరుగని పక్షంలో తమ ప్రణాళికలు, కార్యక్రమాలు తలక్రిందులు కాగలవని ఆయన చెప్పారు.

### శ్రీ అజయ్ ముఖర్జీ ప్రభృతులకు గాయాలు

కియోర్తాళా శ్మశాన వాటికవద్ద నిన్న మధ్యాహ్నం జరిగిన గలాటాలో పశ్చిమ బెంగాల్ నీటిపారుదల మంత్రి శ్రీ అజయ్ ముఖర్జీకి, మరి కొంతమందికి గాయాలు తగిలినవి.

డాక్టర్ రాయ్ భౌతిక కాయాన్ని శ్మశానంలోనికి కొనిపోయే నిమిత్తం పోలీసులు మార్గాన్ని సుగమం చేయడానికి లాఠీలతో ప్రజలను వెనుకకు నెట్టుతుండగా కొంతమంది జనం పోలీసులమీదకు రాళ్ళను విసిరారు. దీనివల్ల మంత్రికి, ముగ్గురు పోలీసులకు, మరికొంతమందికి గాయాలు తగిలినవి.

### స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి సంతాప సందేశం

హైదరాబాద్, జులై 1 — ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ బి.వి. సుబ్బారెడ్డి శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ నిర్యాణానికి సంతాప సూచకంగా ఒక సందేశం పంపారు.

శ్రీ టాండన్ ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ స్పీకరుగా పనిచేసినప్పుడు, ఆయన తన విద్యుక్త ధర్మాన్ని, చక్కగాను, సమర్థంగాను నిర్వహించారని ఆ సందేశం లో అభినందించారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ నిర్యాణానికి శ్రీ సుబ్బారెడ్డి తన గాఢ సంతాపాన్ని తెలియజేస